తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
01 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం: ఏసిపి

కన్నాపూర్‌లో కమ్యూనిటీ కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ

శంకరాభరణం అక్టోబర్ 31 జనంసాక్షి:
గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని హుజూరాబాద్ ఏసీపీ మాధవి పేర్కొన్నారు. శనివారం శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో సర్పంచ్ నూనె రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీ కెమెరాలను ఏసీపీ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కూడళ్లను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంతో పాటు దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు, దర్యాప్తులో కెమెరాల ఫుటేజ్ కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు సమన్వయంతో ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. గ్రామ భద్రత కోసం చొరవ తీసుకున్న కన్నాపూర్ సర్పంచ్‌ను అభినందిస్తూ, ఇతర గ్రామాలు కూడా కన్నాపూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సీఐ శ్రీనివాస్, కేశవపట్నం ఎస్ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బావుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31 (జనం సాక్షి) :
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. కరీంనగర్ -1 డిపో కి చెందిన టీఎస్02 యూసీ 6363 నంబర్ గల ఆర్టీసీ హైర్ బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టడంతో జరిగిన ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

భారీ క్యాండిల్ ర్యాలీ

బాల్కొండ 31 అక్టోబర్ (జనంసాక్షి)
నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో శనివారం రోజు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా శనివారం రోజు భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆరునెలగల గ్రౌండ్ నుండి ప్రారంభమైన భారీ క్యాండిల్ ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి వారికి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల అమరవీరుల స్మృతికి చిహ్నంగా గత పక్షం రోజులుగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అందు లోని భాగంగా వారికి ఈరోజు ఘనమైన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్, ముప్కాల్ ఎస్సై కిరణ్ పాల్, వేల్పూర్ ఎస్సై సంజీవ్, ఏఎస్ఐలు మధుకర్, చిన్నయ్య, నరేందర్, లైన్స్ క్లబ్ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇత్వార్ పేట లింగన్న, పాఠశాల విద్యార్థులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి వర్ధంతి నివాళులు.. సర్దార్ పటేల్‌కు జయంతి శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనంసాక్షి:
నిజామాబాద్ నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు భారతదేశ మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మరియు స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆ మహనీయుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి కుమార్తెగా చిన్నతనం నుంచే దేశభక్తి, నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారు అని,ఆమెను ప్రపంచం మొత్తం "భారత ఉక్కు మహిళ" అని పిలుస్తుంది అని, 1966లో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఇందిర గారు, క్లిష్ట సమయాల్లో ధైర్యమైన మరియు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారు అని అనరు. 14 బ్యాంకుల జాతీయకరణ (1969): సామాన్య ప్రజలకు, రైతులకు బ్యాంకింగ్ సేవలు అందించడానికి బ్యాంకలను జాతీయం చేశారు అన్నారు. 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం: పాకిస్తాన్‌పై విజయం సాధించి, బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడంలో ఆమె చూపిన దౌత్యవేత్తత మరియు ధైర్యం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. హరిత విప్లవం దేశంలో ఆహార ధాన్యాల కొరత తీర్చడానికి వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి భారతదేశాన్ని స్వయంసమృద్ధి వైపు తీసుకెళ్లారు అన్నారు.

వార్తా లోపలి పేజీలో

ఖో-ఖో పోటీల్లో సిరికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ..

జిల్లా స్థాయికి ఆరుగురు ఎంపిక

వార్తా లోపలి పేజీలో

ముగ్గులతో వినూత్న నిరసన.. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఆందోళన

19వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట నిరసన

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 31, (జనం సాక్షి)
తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం 19వ రోజు ముగ్గులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ డిమాండ్లను ముగ్గుల రూపంలో నేలపై ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి నిరసన గళం వినిపించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజారోగ్య వ్యవస్థలో కీలక సేవలందిస్తున్న తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం క్యాడర్ ఫిక్సేషన్ చేసి 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను తొలగించి ఎస్‌హెచ్‌ఎస్ ద్వారా స్పార్క్ విధానంలో వేతనాలు చెల్లించాలని, ఏటా 5 శాతం ఇంక్రిమెంట్‌తో పాటు 8 శాతం లాయల్టీ బోనస్ ఇవ్వాలని కోరారు. అలాగే 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈహెచ్‌ఎస్ సౌకర్యం అందించాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లన్నీ నెరవేర్చే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు స్పష్టం చేశారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని ఎన్‌హెచ్‌ఎం జేఏసీ కరీంనగర్ జిల్లా కమిటీ కోరింది.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్మన్

ఇల్లంతకుంట అక్టోబర్31(జనంసాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన చైర్మన్‌గా నియమితులైన అంతగిరి సాహిత్య వినయ్ కుమార్, వైస్ చైర్మన్ గుండ్రెడ్డి భారత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ శ్రీనాథ్‌లను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో నిర్వహించ నున్న ఏఎంసీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హర్యాన్వి ఫుడ్ ఫెస్టివల్

బోధన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) : సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమంలో భాగంగా హార్యాన్వి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మన దేశంలో ఉన్న వివిద రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. పాటలు నృత్యము, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారిని రాజీ మంజూషా స్టాల్లను ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాల రుచులను చూసి ప్రశంసించారు. మధ్యాహ్నం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో హర్యాన్వి పాటలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంధం సాయిలు, శోభారాణి, జ్యోత్స్న, విజయలక్ష్మి, అరుణ్ కుమార్, రాజ్ కుమార్,స్వామి, విట్టల్, అబ్బయ్య, లక్ష్మి, శ్రీకాంత్, సునీత తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా జూడో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్లు

క్రీడాకారులకు అందుతున్న శిక్షణ, వసతులపై ఆరా

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 31, (జనం సాక్షి)క్రీడా పాఠశాలలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జూడో శిక్షణ శిబిరాన్ని స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు కే. శ్రీనివాస్, గుగులోత్ అశోక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, కోచ్‌లతో మాట్లాడి శిక్షణ విధానం, వసతుల గురించి వివరాలు తెలుసు కున్నారు. క్రీడాకారులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.లఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్రానికి పతకాలు సాధించే లక్ష్యంతో క్రీడాకారులు పట్టుదలతో సాధన చేయాలని సూచించారు. మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ సిద్ధారెడ్డి, జూడో కోచ్‌లు రాజు, రాము, ఇస్మాయిల్, కుమారస్వామి, శ్యామ్, సాయిరాం, క్రీడా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, కోచ్‌లు కిష్టయ్య, పవన్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ ఇందిరా గాంధీకి ఘన నివాళి

మెట్ పల్లి, అక్టోబర్ 31(జనం సాక్షి)మెట్ పల్లి పట్టణం లో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసములో స్వర్గీయ ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుతుబోదీన్ పాషా మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలి అన్నారు ఇందిరాగాంధీ ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా ఈ రోజు మన దేశానికి అపారమైన సేవ చేసిన మాజీ ప్రధాని ,ల దేశాల అధ్యక్షురాలు భారత రత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి ఈమె పుట్టుకే అప్పటికి దేశంలోనే అత్యంత సంపన్నుడైన మోతీలాల్ నెహ్రూ కుటుంబంలో గోల్డెన్ స్పూన్ తో పుట్టిన సంపన్నురాలు అయినా పేదల కష్టాలను ఈమె అర్థం చేసుకున్నంత గా భారత చరిత్రలో మరెవ్వరూ అర్థం చేసుకోలేదు పేదవాడినీ అని చెప్పుకునే వ్యక్తి ఆ పేదలకు చుక్కలు చూపే పరిపాలన ఇస్తుంటే పుట్టుకే కోటీశ్వరులుగా పుట్టిన ఈమె ఈ దేశపు పేదరికాన్ని చాలా తగ్గించ గలిగారు బ్యాంకుల జాతీయం,20 సూత్రాల పంచవర్ష ప్రణాళికలు తో పాటు ఆ రోజుల్లో సంపద భూమి మొత్తం కొందరి దగ్గరే ఉండి మెజారిటీ ప్రజలు బానిసలా బ్రతుకుతూ ఉంటే ఒక్క సంతకం తో భూ సంస్కరణలు అమలు జరిపి భూ పరిమితి విధించి మిగిలిన భూమి ను ఆయా గ్రామాల్లోనే దళితులకు,వెనకబడిన వర్గాలకు పంచి పెట్టిన కరుణామయి ఇందిరమ్మ దేశ వ్యాప్తంగా ఇవాళ దళితులు బీసీలు అనుభవిస్తున్న భూమి మొత్తం ఈమె ఇచ్చిందే కొన్ని కోట్ల కుటుంబాలు ఇవాళ ఆత్మగౌరవంతో సొంతంగా సంపాదించుకుని తింటున్నారు అంటే అది ఇందిరమ్మ చలువనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,పట్టణ ఎన్ఎస్ యుఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్,యండి అన్వర్, ఎన్ఎస్ యుఐ నాయకులు రిజ్వాన్,రియాన్, ముదసీర్,ముస్తఫా,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని ప్రశ్నిస్తే భయపడుతున్న ఎమ్మెల్యే

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోశిక మోహన్

గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే రామగుండం ఎమ్మెల్యే పోలీస్ సిబ్బందితో ప్రజా పోరాటాలపై ఉక్కు పాదాన్ని మోపుతూ అక్రమ కేసులతో ప్రజా పోరాటాలను అణిచివేయలేరని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్ , గోశిక మోహన్ అన్నారు. రామగుండంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ నిన్న నిరసన కార్యక్రమం చేపడితే ఒక ప్రజా ప్రతినిధి అని చూడకుండా సి ఐ విచక్షణ కోల్పోయి బట్టలు చినిగేలా మెడలు పట్టుకొని అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదు అని దిన్ని భారత కమ్యూనిస్టు పార్టీ గా తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాకూర్ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే తట్టుకోలేక పోలీసులతో దాడులు చేస్తున్నాడని ఆరోపించారు రామగుండంలో పారదర్శకంగా నీతివంతమైన పాలన కొనసాగిస్తున్నాను అని చెప్తున్నా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు భారత కమ్యూనిస్టు పార్టీగా సవాలు విసుగుతున్నామని 13 కోట్లతో జరిగిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో 80 కోట్లతో జరగబోతున్న వాటర్ ట్యాంక్ పనుల్లో లావాదేవీలు జరిగినయ లేదా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంట్రాక్టర్లు కడుపుకోడుతూ హైదరాబాద్ కాంట్రాక్టర్లకు 10% కమిషన్ చెల్లించిన వారికే పనులు కట్టబెడుతున్నారా లేదా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని రోజులు పోతే గూగుల్లో బూడిదొంగ అని కొడితే మీ పేరే వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు విచక్షణ కోల్పోయి దారుణంగా అరెస్టు చేసిన గోదావరిఖని వన్టౌన్ సిఐ తన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్కు చాకిరీ చేయాలనుకుంటే క్యాంప్ ఆఫీస్ కు పోయి చేసుకోవచ్చని ప్రభుత్వ ఉద్యోగం చేస్తే పారదర్శకంగా చేయాలి తప్ప అధికార పార్టీకి తొత్తుల వ్యవహరించకూడదని విమర్శించారు ఇదే పద్ధతి కొనసాగితే సర్వీస్ లో ఉంటారు కనుక ఇబ్బందులు ఎదుర్కొంటారని హితోపలుకుతూ న్యాయ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. వీరితోపాటు సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, రేణుకుంట్ల ప్రీతం కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ కరీం, రణవేణి సుధీర్ కుమార్, పోతరాజు నాగరాజు, అనూప్ సాయి, కమల్, మసూద్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు

- **నీటి వృథాను అరికట్టకుంటే రూ.2 వేల వరకు జరిమానా**
- **పారిశుద్ధ్య నిర్వహణకు రూ.55 లక్షలు..**
- **డస్ట్‌బిన్ల కొనుగోలుకు రూ.12.50 లక్షలు మంజూరు.**

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 31 (జనం సాక్షి): సిరిసిల్ల పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి పొదుపు లక్ష్యంగా మున్సిపల్ కౌన్సిల్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో మొత్తం 21 అంశాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా తాగునీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఇంటి నల్లా కనెక్షన్‌కు ఆన్/ఆఫ్ వాల్వులు ఏర్పాటు చేసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.2 వేల వరకు జరిమానా విధించాలని కౌన్సిల్ నిర్ణయించింది.నీటి వృథాపై కఠిన చర్యలు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి తాగునీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కౌన్సిల్ సూచించింది. మున్సిపాలిటీ పరిధిలో నల్లా కనెక్షన్లు కలిగిన ప్రతి ఇంటి యజమాని తప్పనిసరిగా ఆన్/ఆఫ్ వాల్వులు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొంది. అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించుకోవడం ద్వారా వృథాను అరికట్టవచ్చని తెలిపింది. వాల్వులు ఏర్పాటు చేయకుండా నీటిని వృథా చేసే వారిపై మున్సిపల్ నిబంధనల ప్రకారం రూ.2 వేల వరకు జరిమానా విధించేందుకు ఆమోదం తెలిపింది.పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్ల కొనుగోలుకు రూ.55 లక్షలు కేటాయిస్తూ పరిపాలనాపరమైన మంజూరు ఇచ్చింది. అదేవిధంగా గృహాలు, వాణిజ్య సముదాయాలు, బహిరంగ ప్రదేశాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం తడి, పొడి, శానిటరీ, హానికర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించేందుకు నాలుగు రకాల డస్ట్‌బిన్ల కొనుగోలుకు రూ.12.50 లక్షలు మంజూరు చేసింది.అభివృద్ధి పనులకు నిధులుసిరిసిల్ల పట్టణంలోని 9వ వార్డు సర్దాపూర్‌లో శ్మశానవాటిక అభివృద్ధికి రూ.12 లక్షలు కేటాయిస్తూ ఆమోదం తెలిపింది. అలాగే పట్టణంలోని వివిధ వార్డుల్లో డ్రైనేజీల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం 14 పనుల కోసం రూ.29 లక్షలు కేటాయిస్తూ పరిపాలనాపరమైన మంజూరు ఇచ్చింది.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ దార్ల సందీప్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, అకౌంట్స్ అధికారులు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడిలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలు

ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

భారత శక్తి,ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అంటూ సేవలను గుర్తు చేసిన నాయకులు

చిగురుమామిడి అక్టోబర్ 31 (జనంసాక్షి):మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ తొలిప్రధానమంత్రి,ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, డిసిసి జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డిలు మాట్లాడుతూ భారతదేశ ప్రగతికి,పేదరిక నిర్మూలనకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బ్యాంకుల జాతీయీకరణ, భూసంస్కరణలు,20సూత్రాల పథకం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశంలోని నిరుపేదలకు అండగా నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరమ్మ అని గుర్తుచేసుకున్నారు. దేశ సమగ్రత,సార్వభౌమాధికారం కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ధీరవనిత ఆమె అని,ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, గోగురి మురారి రెడ్డి,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్,డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, బొమ్మగాని పరశురాములు, తేలు వెంకన్న యాదవ్,పూల లచ్చిరెడ్డి, సిరవేణి సంపత్,గుడిసె మల్లికార్జున్ కుర్మ,గడ్డం అనిల్,సోషల్ మీడియా ఇన్చార్జి జిల్లెల్ల రమేష్, దోమ శ్రీనివాస్,బుర్ర శ్రీనివాస్, దోమ తిరుపతిరెడ్డి,దూల్మిట్ట నరసింహారెడ్డి,జిల్లెల భగవాన్ ప్రసాద్,బెజ్జంకి జయంత్, సాయి,రాజిరెడ్డి,కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న ముల్కనూర్ గ్రామంలో విషాదం

అభినయ మృతికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య కన్నీటి నివాళి

చిగురుమామిడి అక్టోబర్ 31(జనం సాక్షి):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మకుటం రవి కుమార్తె మకుటం అభినయ(18) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో అకాల మృతి చెందింది. నిండు నూరేళ్ల భవిష్యత్తు ఉన్న యువతి,చదువుకుని ఉన్నత స్థాయికి ఎదుగుతుందనుకున్న తరుణంలో ఇలా చిన్న వయసులోనే అనారోగ్యంతో కన్నుమూయడం స్థానికంగా అందరినీ తీవ్రంగా కలచివేసింది. అభినయ మరణవార్త విన్న చిన్న ముల్కనూర్ గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య శనివారం గ్రామానికి చేరుకుని మృతురాలి నివాసంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభినయ అకాల మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కళ్లముందే తిరిగిన బిడ్డ లేదనే నిజాన్ని తట్టుకోలేక కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తండ్రి రవిని,కుటుంబ సభ్యులను మామిడి అంజయ్య ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ,పార్టీ పరంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని,ఎలాంటి అవసరమున్నా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబారి భారతవ్వ కొమురయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి,ముఖ్య నాయకులు పెసరి రాజేశం,బరిగేల సదానందం,కయ్యం సారంగపాణి,పార్టీ వివిధ విభాగాల నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు.

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన వంశికకు కేటీఆర్ ఆర్థిక సహాయం

ముస్తాబాద్ అక్టోబర్ 31 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని గూడెపు వంశిక జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది. నవంబర్ మొదటి వారంలో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున వంశిక ప్రాతినిధ్యం వహించనుంది. ఈ నేపథ్యంలో పోటీలకు వెళ్లేందుకు అవసరమైన ప్రయాణ ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండలం నామాపూర్ పాఠశాలలో వంశికను బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటీ వెంకట నర్సింగ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు రెడ్డి , చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడిచర్ల దేవయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడేపు అనిల్, నారాయణ, తాడేపు సురేష్, మైనార్టీ నాయకులు వకిలోద్దీన్, రాజు, బాల్ చంద్రం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. వంశిక జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న కేటీఆర్ , ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ అరుట్ల మహేష్ రెడ్డి

ముస్తాబాద్ అక్టోబర్ 31(జనం సాక్షి)ముస్తాబాద్ మండలంలో తుర్కపల్లి రామలక్ష్మి పల్లె నామాపూర్ రాంరెడ్డి పల్లె గోపాలపల్లి గ్రామాలలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలలో వడ్లను కొనుగోలు చేయాలి దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోకూడదు , రైతులు సమయపాలన పాటిస్తూ అధికారులకు సహకరించి ప్రతి రైతు నుండి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుంది, కొనుగోలు కేంద్రాలలో మంచినీళ్లు, తాడిపత్రి, రైతులకు అందించే విధంగా మా సిబ్బంది పనిచేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఐకెపి సిబ్బంది మహిళా గ్రూపు అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నివాళి

గోదావరిఖని, జనంసాక్షి :భారతదేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి, భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి గోదావరిఖనిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యత కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తఫా, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని, జనంసాక్షి;భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతినీ శనివారం గోదావరిఖని కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ఆమె అందించిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, రామగుండం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతల రాజేష్ ,ధీటి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేటలో పౌర హక్కుల దినోత్సవం

అన్ని వర్గాలకు సమాన న్యాయం కల్పించాలి: సర్పంచ్ పద్మ నర్సా గౌడ్

గంభీరావుపేట, అక్టోబర్ 31, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ఎంతో మార్పు వచ్చిందని, అందరూ కలిసిమెలిసి జీవిస్తున్నారని అన్నారు.వార్డు సభ్యులు ఎగదండి స్వామి రెడ్డి మల్ల రాజనర్సుమాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు సమాన న్యాయం కోరుకున్నారని గుర్తు చేశారు. గ్రామాల్లోని ఆలయ కమిటీల్లో దళితులకు చైర్మన్ పదవులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీపీఓ సునీత, ఆర్ఐ సత్యం, మల్యాల రాజీవ్‌ర్, ఎగదండి అర్జున్, గ్యార దేవరాజు, నిశాంత్, గర్ల్స్ హాస్టల్ వార్డెన్, భూదేవి, ఏఎస్ఐ, దేవేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్,భూమయ్య పోలీస్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన డిసిపి, ఏసిపి

మంథని, అక్టోబర్ 31, (జనంసాక్షి) : మైసూర్ దత్త పీఠం పూజ్య గురుదేవులు శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు మంథనిలోని శివకిరణ్ గార్డెన్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను డీసీపీ రాంరెడ్డి, ఏసీపీ మడత రమేష్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్, మంథని సీఐ బి. స్వామి, ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు లోకకల్యాణం కోసం పూజ్య గురుదేవులు శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు మంథనికి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మహిళలు, ప్రజలు, మీడియా మిత్రులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు

ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్

భీంగల్ అక్టోబర్ 31 జనం సాక్షి:భీంగల్ మండలం జాగిరాల గ్రామంలో ఇంటింటికి ఇంకుడు గుంతల పనులు కమ్యూనిటీ సోక్ పిట్ డ్రైనేజ్ ఎండ్ పాయింట్ సోక్ పిట్ పనులను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ పరిశీలించారు గ్రామంలో వివిజి రాంజీ లో చేపడుతున్న 20 ఇంకుడు గుంతలను పరిశీలించి నవంబర్ 30 లోపు 100 ఇంకుడు గుంతలను పూర్తి చేసి భూగర్భ జలాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో చేపడుతున్న , నిర్మిస్తున్న డ్రైనేజ్ చివర పాయింట్ లో ఇంకుడు గుంతను త్వరితగతిన పూర్తి చేయాలని పాలకవర్గాన్ని కోరడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, ఏపీఓ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ మేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన గౌడ ఆంజనేయులు గారికి ఘన సన్మానం

మంథని, అక్టోబర్ 31, (జనంసాక్షి): పదవీ విరమణ పొందిన పెద్దపెల్లి జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయ అసిస్టెంట్ ఇంజనీర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గౌడ ఆంజనేయులు ని వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన వేదికపై తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం, తోటి ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, కుటుంబ మిత్రులు పుష్పగుచ్ఛం, శాలువాలతో సన్మానించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం నాయకులు ఆయనను చేనేత కండువాతో కప్పి, కులదైవం మార్కండేయ స్వామి చిత్రపటంతో పాటు, ఆయన జీవిత భాగస్వామి, కుటుంబ సభ్యులతో ఉన్న ఫోటోలతో, ఉత్తమ ఉద్యోగిగా సన్మానించిన ఫోటోలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఫోటో ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 2022లో పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం మొదటి కార్యవర్గ ఏర్పాటులో ఎలక్షన్ అధికారిగా, అనంతరం సహ అధ్యక్షులుగా, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కొనసాగుతూ సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని అందించిన సేవలను కొనియాడారు. 39 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ ప్రస్థానంలో ఆయన సంపాదించిన మంచి పేరును గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన శేష జీవితం కుమారులు, కోడళ్లు, మనవలు, మనవరాళ్లు, సతీమణితో కలిసి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని, మార్కండేయ దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి టి. శంకరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీర్లు బి. రమణారెడ్డి, సిహెచ్. పద్మ భాగ్యలక్ష్మి, ఏఈ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ కె. మనోహర్ రెడ్డి, డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. శ్రీధర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, రాష్ట్ర కార్యదర్శి డా. దుబాసి విష్ణుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వేముల సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుడికాల హరీష్, ప్రాథమిక సభ్యులు సబ్బాని రాజేష్ తదితరులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మంథని, అక్టోబర్ 31, (జనంసాక్షి) : భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం లు అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశ ప్రయోజనాల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఇందిరాగాంధీ చేపట్టిన సంస్కరణలు ఎంతో కీలకమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, నాయకులు జనగామ నరసింగ రావు, ఎరుకల ప్రవీణ్, మాచిడి రవి తేజ, దొరగోర్ల శ్రీనివాస్, జాగిరి సదానందం, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

జమాఅతె ఇస్లామీ హింద్ యూనిట్ నాయకుల పిలుపు

గోదావరిఖని, జనంసాక్షి:యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమాఅతె ఇస్లామీ హింద్ గోదావరిఖని యూనిట్ అధ్యక్షులు సయ్యద్ జావిద్ అక్మల్ హుస్సేని, ఉపాధ్యక్షులు ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ పిలుపునిచ్చారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.జమాఅతె ఇస్లామీ హింద్ గోదావరిఖని యూనిట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 11 వరకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.అనంతరం న్యాయవాదులు, వైద్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, మేధావులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మత్తు పదార్థాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.డ్రగ్స్ అక్రమ విక్రయాలు, రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం, సంబంధిత ప్రభుత్వ శాఖలు కఠిన చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు విద్య, క్రీడలు, ఉపాధి అవకాశాల ద్వారా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ సామాజిక ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.విలేకరుల సమావేశంలో ప్రముఖులుసయ్యద్ జావిద్ అక్మల్ హుస్సేని, ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ, ముహమ్మద్ ముస్తఫా,మసూద్ అహ్మద్ ఖాన్,ఉజేర్ మజహరుద్దీన్, ఫాజిల్ అహ్మద్ ఖాన్,అఫ్రోజ్, మెరాజ్, మజారుద్దీన్ , జమాఅత్ రుక్నులు, మహిళా విభాగం ప్రతినిధులుసాబిరా నాజ్, ఆయిషా సిద్దిఖా, హమీదా బేగం, గౌహర్ అంజుమ్, నూర్జహాన్, జాహెద్, నాజియా తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్య తీర్చిన డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్ అక్టోబర్ 31 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామం లో 25 కె.వి నూతన డి టి ఆర్ ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్, ప్రారంభించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఒక ఏరియా కు లో వోల్టేజ్ సమస్య లేకుండా ఉంటుంది. జనరల్ బాడీ మీటింగ్ లో సర్పంచ్ కోరిక మేరకు ఈ సమస్యను తీర్చినట్లు తెలిపారు. మండలంలో లోల్టేజి సమస్యను పరిష్కరించి వినియోగ దారులకు కరెంటు 24 గంటలు ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి,బంధనకల్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల నరసింహులు, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్లు వెంకటరెడ్డి , యాదగిరి గౌడ్ శ్రీనివాస్ రెడ్డి వెంకట స్వామి వెంకటేష్ రమేష్ రెడ్డి, ప్రశాంత్ సెస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సైకిల్ యాత్రకు వ్యాల్ల హరీష్ రెడ్డి సంపూర్ణ మద్దతు

గోదావరిఖని, జనంసాక్షి :రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించాలనే లక్ష్యంతో రామగుండం నియోజకవర్గానికి చెందిన ఉద్యమకారుడు బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్ కుమార్ చేపట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు సైకిల్ యాత్రకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర చేపట్టిన ఉద్యమకారులు బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్ కుమార్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులకు వ్యాల్ల హరీష్ రెడ్డి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టు నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు చేపట్టిన ఈ సైకిల్ యాత్ర కేవలం ప్రయాణం మాత్రమే కాదని, రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న కష్టాలను ప్రభుత్వానికి, ప్రజలకు తెలియజేసే ఒక ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టకుండా, కన్నెపల్లి పంప్‌హౌస్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి నీటిని ఎత్తిపోసే చర్యలు తీసుకోకుండా, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించకపోవడం వల్ల రైతాంగం సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటోందని విమర్శించారు. నీటిని సముద్రంలోకి వదిలేస్తున్నారనే అంశాన్ని, దాని ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరించనున్నారని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సమస్యలతో పాటు విద్యుత్ సమస్యలను కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్తూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎండగట్టేందుకు చేపట్టిన ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వ్యాల్ల హరీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, ధర్మారం మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ రాంబాబు, మాజీ ఎంపీటీసీ కొలిపాక మధుకర్ రెడ్డి, లింగాపూర్ మాజీ ఉప సర్పంచ్ నిమ్మ రాజుల సాగర్, యువజన నాయకుడు బూరుగు వంశీకృష్ణ, సీనియర్ నాయకులు మేకల రామస్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ మాధవరావు, గంధం తిరుపతి, ఆవుల వేణు, బొల్లి రాజ్, ప్రశాంత్, నాడెం శ్రీను, వేల్పుల కుమార్, రౌతు గణేష్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో అక్టోబర్ 31(జనం సాక్షి)మెట్పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ఆసుపత్రిని ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, ఇతర ఏర్పాట్లను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యత తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి రోగికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఆసుపత్రులలో పారిశుద్ధ్యం, రోగులకు అవసరమైన సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీఓ నరసింహారావు, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఖేత్ బచావో అభియాన్, ఎల్‌నినో ప్రభావాలపై రైతులకు అవగాహన

బోధన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) : సాలూర మండలం జాడి గ్రామ రైతు వేదికలో శనివారం ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షణ మరియు ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువుల సమతుల్య వినియోగం, భూసార పరిరక్షణ, నీటి పొదుపు, పంట అవశేషాల సమర్థ నిర్వహణ మరియు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని, అవసరానికి మించి ఎరువులు వాడకుండా సమతుల్య పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. అలాగే ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం మరియు నీటి లభ్యతలో మార్పులు సంభవించే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని, వ్యవసాయ శాఖ సూచనలు మరియు వాతావరణ హెచ్చరికలను అనుసరించాలని తెలిపారు. రైతులు ప్రకృతి వనరులను సంరక్షిస్తూ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని కోరారు. రైతులందరూ ఖేత్ బచావో అభియాన్ లక్ష్యాలను పాటిస్తూ, భూసార పరిరక్షణ, నీటి సంరక్షణ మరియు వాతావరణ మార్పులకు అనుగుణమైన యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలపడం జరిగింది. ఈ యాసంగి సాగులో కొన్ని సమస్యలు కూడా రైతులు తెలియజేశారు. వరి బదులుగా జొన్న, కుసుమ, కంది, మినుములు, పెసర విత్తనాలు వ్యవసాయ శాఖ ద్వారా అందించాలని, సబ్సిడీ విత్తనాలు సకాలంలో అందించాలని, ఆరుతడి సాగు చేసే రైతులకు సబ్సిడీ పై డ్రిప్, స్ప్రింక్లర్స్ రాయితీపై అందించాలని సూచించారు. హార్టికల్చర్ కింద విత్తనాలు, నార్లు, మాల్చింగ్ సబ్సిడీ పై అందించాలి రైతులు కోరారు. పై విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగినేని జ్యోతి, సొసైటీ చైర్మన్ మల్లవరపు సుందరరాజు, హార్టికల్చర్ ఆఫీసర్ వాహిద్ హుస్సేన్, ఏఈఓ ఉమ, రైతులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

సదాశివనగర్ అక్టోబర్ 31 (జనంసాక్షి)సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌ఐ చిన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఈ సందర్భంగా పౌరుల హక్కులు, వాటి ప్రాధాన్యత, ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, వీడీసీ సభ్యుడు కవిన్, వార్డు సభ్యులు సంతోష్, శివరాజ్, రంజాని, సొసైటీ అధ్యక్షుడు భూపల్లి గణేష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. జయపాల్, జీపీఓ హరీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎనిమిదేళ్ల నిరీక్షణకు తెర

పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించి భరోసా



ఎడపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి) : కుర్నాపల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబం గత 8 సంవత్సరాలుగా సాంకేతిక సమస్యల కారణంగా రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఈ సమస్యను బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో, కుర్నాపల్లి గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజయ్ ప్రత్యేక చొరవ తీసుకొని, అధికారుల సహకారంతో పరిష్కరించారు. ఎనిమిదేళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ శనివారం ఆ కుటుంబానికి కొత్త రేషన్ కార్డును అందించారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా సహకరించిన ఎడపల్లి తాసిల్దార్ దత్తాత్రి, రెవిన్యూ అధికారులకు సివిల్ సప్లై అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి తాసిల్దార్ దత్తాత్రి, వెల్ఫేర్ అధికారి శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, ఉపసర్పంచ్ స్వామి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగన్ పల్లిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

భూగర్భ జలాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

బోధన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామంలో భూగర్భ జలాలను పరిరక్షించడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టే లక్ష్యంతో ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటూ వర్షపాతం తగ్గడం, భూగర్భ జలమట్టాలు క్రమంగా పడిపోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. నీటి వనరులను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా భావించి ఇంకుడు గుంతల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె కిషోర్ కుమార్, ఎంపీఓ వేణుగోపాల్, గ్రామ పంచాయతీ సెక్రటరీ అజారుద్దీన్, గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్‌లో కమల్‌షా బియాబాని ఉర్సు ఉత్సవాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనం సాక్షి:నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల హజ్రత్ కమల్ షా బియాబాని (ఆర్ఏ)లో ఉర్సు ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఆల్ హాజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సజ్జద్ నషీన్ ఇంటి నుంచి సందల్ చాదర్ తీసుకుని కంఠేశ్వర్ ప్రాంతంలో ఊరేగించారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. ఈ ఊరేగింపులో దారి పొడవున భక్తులు దర్శించుకుని భక్తితో ప్రార్థనలలో మునిగిపోయారు. ఊరేగింపు తిరిగి రాత్రి దర్గాకు చేరుకుని సందల్ మాలి చేశారు. అనంతరం సమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్ వంశస్తుడు మహ్మద్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి యేటా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. అనంతరం మహ్మద్ ఖాదర్ వంశస్తులు అందరూ కలిసి ఆల్ హాజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సజ్జద్ నషీద్ గా ప్రకటించారు. ఈ ఉత్సవాల్లో ఖాజామొయినుద్దీన్, జహీర్, హైమద్ ఆలీ, ఎం.ఏ.ఆఫీజ్, మోయిజ్, ఎం.ఏ.ఖదీర్, నసీయొద్దీన్, సమీర్ తదితరులున్నారు.

హనుమాజీపేటలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

వేములవాడ రూరల్, అక్టోబర్ 31 (జనంసాక్షి): పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్ హనుమాజీపేట పాఠశాలలో శనివారం జిసిఈఏఎస్ పి ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాజీ పీపీ పెంట శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు సంటి సుజీవన్, జక్కుల పద్మ ముఖ్య అతిథులుగా హాజరై పోక్సో చట్టం ప్రాధాన్యత, నేరాల తీవ్రత, శిక్షల గురించి వివరించారు. విద్యార్థులు వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, వేధింపులు ఎదురైతే మౌనంగా ఉండకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా అధికారులకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చిట్నేని శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్దార్ గల్లీలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

బోధన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) : బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు పట్టణంలోని సర్దార్ గల్లీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించారు. రాత్రి సమయాలలో అనవసరంగా ఎవరు తిరగవద్దని, దొంగతనాలకి అలవాటు పడద్దని, అందరూ పనులు చేసుకొని జీవించాలని, పిల్లలను స్కూల్ కు పంపించాలన్నారు. వీరికి ట్రాఫిక్, ట్రాఫిక్, సైబర్ డ్రగ్స్ కి సంబంధించి అవగాహన కల్పించారు. అలాగే ఎలాంటి ధ్రువపత్రాలు లేని 20 బైకులను సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సైలు పాల్గొన్నారు.

సెలవుల అనంతరం విధుల్లో చేరిన గన్నేరువరం ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి



గన్నేరువరం, అక్టోబర్ 31 (జనంసాక్షి): గన్నేరువరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఏ. శ్రీనివాస్ రెడ్డి సెలవుల అనంతరం శనివారం తిరిగి విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. మండలంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కృషి చేస్తామని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శు లు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఏ,ఐ,టి,యు,సి 107వ ఆవిర్భావ వేడుకలు

సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 31 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏఐటీయూసీ కార్మిక భవన్ శుభాష్ నగర్లో, ఏఐటీయూసీ 107 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అజ్జ వేణు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 న లాలా లజపతి రాయ్ అధ్యక్షతన ఆవిర్భావం జరిగిన నాటినుండి బ్రిటిష్ వారితో సైతం పోరాడి, కార్మికుల హక్కుల కోసం, స్వేచ్ఛ, లింగ వివక్ష లేని వేతనం కోసం, పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనాడు 44 కార్మిక చట్టాలు ఉంటే అందులో నుండి 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక ద్రోహనికి పాల్పడుతూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మార్చడం జరిగిందని ఆరోపించారు. సమ్మె చేసే హక్కు, సంగం పెట్టుకునే హక్కు, కనీస వేతనాల చట్టం లాంటివి లేకుండా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, కాంట్రాక్ట్ అని ఔట్ సోర్సింగ్ అని నానా రకాల దోపిడీ పేర్లతో ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓటు వేసి గెలిపించిన నాయకులు ప్రజలను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు, కనీస వేతనాలకు నోచుకోక, కుటుంబాలు గడువక, వేతనాలు నెలనెలా రాకున్నా, బతుకులు బాగుపడుతాయో ఏమో ఉద్యోగం పర్మినెంట్ అవుతాదో ఏమో అని ఆశాలు, అంగన్వాడీ లు, ఎన్, హెచ్ ,ఎమ్ లు, మున్సిపల్, గ్రామపంచాయతి, దేవస్థాన ఉద్యోగులు, అనేక రంగాల వారు ఎదురు చూస్తున్నారన్నారు. పవర్ లూం రంగ కార్మికులకు వర్కర్ టూ ఓనర్ పథకం అమలు చేసి, స్థానిక కార్మికులకే ఇందిరా మహిళా శక్తి చీరలు నడిపించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, హమాలి కార్మికులకు హెల్త్ కార్డులు, ప్రమాద భీమా, ఇన్సూరెన్స్, కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తన్నీరు. రామస్వామి, పండుగ. చంద్రయ్య, డప్పు. స్వామి, మాన్వాడ. పరమేశ్వర్, అలుగొండ. ఎల్లయ్య, కొంక. విజయ్, అన్నమనేని. భూదన్న, చీకోటి. రాజు, నీరటి. బాలయ్య, తాటకార్ల. శంకర్, కొత్తపెల్లి. రవిచారి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం పై అపోహాలు వీడండి

- **నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు**
- **సదాశయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**
- **కొనియాడిన లయన్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి**

కమాన్ పూర్, అక్టోబర్ 31, (జనంసాక్షి) : నేత్రదానంపై ఉన్న అపోహలను వీడి ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని సదాశాయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీ హెచ్. లింగమూర్తి పిలుపునిచ్చారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరికి చూపునిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్‌పూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వైనాల రాజు తండ్రి సాంబయ్య ఇటీవల మృతి చెందారు. తీవ్ర విషాదంలోనూ కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపునిచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం సాంబయ్య సంస్మరణ సభ కమాన్ పూర్ లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు విషాద సమయంలోనూ మానవతా దృక్పథంతో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్ర, అవయవ, దేహదానాలు మహాదానాలని, వీటిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 18 ఏళ్లుగా సదాశయ ఫౌండేషన్ నేత్రదానంపై చేస్తున్న కృషి ద్వారా 1693 మానవతా మూర్తులు నేత్ర దానాలు చేసారని తెలిపారు

నేత్రదాత కుటుంబ సభ్యులకు ముఖ్య అతిథి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, లయన్, ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీలు కోలేటి మారుతీ, మల్యాల రామచంద్రం గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ ఇనగంటి భాస్కరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుద్ధర్తి బుచ్చయ్య చేతుల మీదుగా అభినందన పత్రాన్ని అందజేశారు. వచ్చిన బంధు, మిత్రులకు లింగమూర్తి నేత్ర అవయవ దేహ దానాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో నేత్ర దానం చేసిన వైనాల సాంబయ్య కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

జంగాలపల్లిలో నిరుపేదలకు డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని, జనంసాక్షి :దీపావళి కానుకగా నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. గృహ నిర్మాణ శాఖ ఆద్వర్యంలో శనివారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 2 వ డివిజన్ జంఘాల పల్లిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ , ఇంటి తాళం చెవులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఎలాంటి కనీస వసతులు కల్పించకుండా గత ప్రభుత్వ హయాంలో లోతట్టు ప్రాంతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి వదిలిస్తే అంతకు రెట్టింపు ఖర్చు చేసి కరెంట్ , నీటి సరఫరా , రోడ్లు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసి నివాస యోగ్యంగా మార్చామని అన్నారు. గతంలో ఎం ఎల్ ఎ మారినప్పుడల్లా లక్కీ డ్రా తీసి లబ్దిదారులను మారిస్తే తాము అధికారంలోకి వచ్చిన తరువాత మరోసారి వారిని నిరాశ పర్చకుండా గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్దిదారులకే ఇప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి వారి స్వంత ఇంటి కలను నెరవేర్చడం జరిగిందని అన్నారు. ఏ పార్టీ లో ఉన్నా పేదలకు న్యాయం జరగాలనే అభిమతంతోనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దేశ అవసరాలకు బొగ్గు , విధ్యుత్ అందిస్తున్న రామగుండం నగరం హైదరాబాద్ , వరంగల్ , కరీం నగర్ లాంటి పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందాల్సి ఉండగా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా బొందల గడ్డగా మారే ప్రమాదంలో పడితే తాము అధికారంలోకి వచ్చాక నవ నిర్మాణం ప్రారంభించామని అన్నారు. నవ నిర్మాణంలో భాగంగా అనేక అభివృద్ధి పనులతో పాటు 5500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని అన్నారు . త్వరలో మహా నగరాల్లోని అపార్ట్మెంట్ తరహాలో ఇందిరమ్మ టవర్లు కూడా నిర్మించనున్నామని

అన్నారు. ఇప్పటికే 1200 మందికి పట్టాలు ఇవ్వగా స్థలాలను క్రమబద్ధీకరిస్తూ మరో 11 వేల మందికి కూడా పట్టాలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని మరో రెండేళ్లలో రామగుండం నగరాన్ని విద్యా, వైద్య , వాణిజ్య , పారిశ్రామికశీగా అభివృద్ధి చెందిన అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతమంతా గొప్పగా అభివృద్ధి చెందుతుందని అన్నారు . అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రొసీడింగ్స్ అందుకున్న లబ్దిదారులే డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉండాలని ఉన్నారు. ఇతరులకు ఇవ్వకూడదని అలాగే ఇండ్లు ఖాళీ గా ఉంచకూడదని అన్నారు. ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా సకల సౌకర్యాలు కల్పించామని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ వెంగళ బాపుతో పాటు పలువురు కార్పొరేటర్లు , తహశీల్దార్ రవీందర్ రావు , ఎన్ పి డి సి ఎల్ డి ఇ ప్రభాకర్ , ఆర్ అండ్ బి శాఖ డి ఇ రషీద్ , ఎం ఎల్ ఎ సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్ , పలువురు నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు . హాజరైన వారికి రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో భోజనాలు కూడా ఏర్పాటు చేశారు.

ఇందిరాగాంధీకి వర్ధంతి నివాళులు..

సర్దార్ పటేల్‌కు జయంతి శుభాకాంక్షలు

రాజభరణాల రద్దు:

సంస్థానాధీశుల ప్రత్యేక హక్కులను రద్దు చేసి, ప్రజాస్వామ్య సమానత్వాన్ని నెలకొల్పారు. హత్యకు గురవ్వడానికి ఒక రోజు ముందు (1984 అక్టోబర్ 30న భువనేశ్వర్‌లో) ఇందిరా గాంధీ గారు ఒక చారిత్రాత్మక వ్యాఖ్య చేశారు: "నా రక్తంలో ప్రవహించే ప్రతి బొట్టు ఈ దేశాన్ని బలపరచడానికి, ఏకీకృతం చేయడానికి ఉపయోగపడుతుంది."వారు అన్న మాటల ప్రకారమే, 1984 అక్టోబర్ 31న దేశ సమగ్రత కోసం తన ప్రాణాలనే అర్పించారు. ఆమె వర్ధంతి రోజున, ఇందిరా గాంధీ త్యాగాన్ని, దేశ సేవను స్మరించుకుంటూ, ఆమె చూపిన ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి మార్గంలో నడవాలని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ ఆ మహనీయుల ఘన నివాళులు అర్పించడం జరిగింది.అదేవిధంగా భారత చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని, మన దేశాన్ని ఐక్యం చేసిన మహానాయకుడు, "భారత ఉక్కు మనిషి" స్వర్గీయ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న ఆయన జయంతిని మనం "జాతీయ ఐక్యతా దివస్" గా జరుపుకుంటాము అని అన్నారు. చిన్ననాటి నుంచే ఆయన ధైర్యసాహసాలు, పట్టుదల కలిగిన వ్యక్తి. స్వతంత్ర భారత దేశ తొలి ఉప ప్రధానిగా, తొలి హోం మంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలు అపారమైనవి అని,స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో భారతదేశం 560కి పైగా సంస్థానాలుగా విడిపోయి ఉండేది అని, ఆ సంస్థానాలన్నింటినీ సమర్థవంతంగా, దౌత్యనీతితో, అవసరమైనప్పుడు ఉక్కు సంకల్పంతో భారత్ యూనియన్‌లో విలీనం చేసి, నేటి సమైక్య భారతదేశాన్ని నిర్మించిన ఘనత ఒక్క సర్దార్ పటేల్ గారికే దక్కుతుంది అని కొనియాడారు. ముఖ్యంగా హైదరాబాద్, జునాగఢ్, కాశ్మీర్ వంటి సంస్థానాలను భారత్‌లో కలిపిన తీరు ఆయన పరిపాలనా దక్షతకు నిదర్శనం.గాంధీజీ ప్రారంభించిన బార్డోలీ సత్యాగ్రహంలో రైతులకు నాయకత్వం వహించి విజయం సాధించినందుకే ఆయనకు ప్రజలు "సర్దార్" (నాయకుడు) అనే బిరుదును ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, ఎఐసిసి కో ఆర్డినేటర్ గన్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు కౌదపు శరత్, నగర ఉపాధ్యక్షుల అంతరెడ్డి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా ఎాబి అధ్యక్షులు యాదగిరి,బంటు బలరాం,మహిళ నాయకులు పోలా ఉష,చంద్రకళ, విజయలక్ష్మి,అమరాజు, పోలా శంకర్, అదే ప్రవీణ్ మరియు తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట, అక్టోబర్ 31 (జనంసాక్షి):

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం భారత తొలి మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్‌ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రిగా ఆమె 1966 నుండి 77 వరకు వరుసగా మూడు పర్యాయాలు,1980లో నాలుగవ పర్యాయం ప్రధానమంత్రిగా ఆమె పనిచేశారని,భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె అని,జవహర్ లాల్ నెహ్రూ మొదటిసారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి కి కార్యదర్శిగా జీతం లేకుండా పని చేసిందని,1964 సంవత్సరంలో తండ్రి మరణం తర్వాత రాజ్యసభకు ఎన్నికై లాల్ బహుదూర్ శాస్త్రి మంత్రి మండలి లో ప్రసార శాఖ మంత్రిగా పనిచేసిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బి జె పి కథలాపూర్ మండల శాఖ సన్నాహక సమావేశం

కథలాపూర్ అక్టోబర్ 31 (జనంసాక్షి)

కథలాపూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ నవంబర్ 5 గురువారం రోజున "ప్రజాసమ్యాన్ని రక్షిద్దాం అరాచక వాదాన్ని అంతం చేద్దాం"అనే నినాదంతో మహా పాదయాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమం కొరకై శనివారం రోజు మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో బీజేపి మండల కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కరీంనగర్ లో జరిగే ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద మొత్తంలో యువకులు, దేశభక్తులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్నీ గ్రామాల నుండి శక్తి కేంద్రం ఇంచార్జ్ లు,బూత్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

○రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

సన్నవడ్లకు రూ.500 బోనస్

○దళారులను నమ్మి నష్టపోవద్దు:

ఏఎంసీ చైర్మన్ మహ్మద్ హమీద్

గంభీరావుపేట, అక్టోబర్ 31, జనంసాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహ్మద్ హమీద్, కొత్తపెల్లి గ్రామ సర్పంచ్ బాలరాజు గౌడ్, చైర్మన్ మేడ భాస్కర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461 మద్దతు ధరతోపాటు, నిబంధనల ప్రకారం సన్నవడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర, బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని హితవు పలికారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా మార్కెట్ కమిటీ తరఫున సహకారం అందిస్తామని హమీద్ తెలిపారు. కొనుగోళ్లలో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, పీఏసీఎస్ చైర్మన్ వేషాల వెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెద్దవేణి రాజమల్లయ్య, గుడికాడి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖల నియామకాలపై విజయోత్సవ ర్యాలీ

తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు.. నూతన అధ్యక్షులకు ఘన సన్మానం

గంభీరావుపేట, అక్టోబర్ 30, జనంసాక్షి:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల నియామకాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టి సంబరాలు జరుపుకున్నారు.మండల కాంగ్రెస్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా గాంధీ విగ్రహం నుంచి జై భీమ్ చౌరస్తా వరకు కొనసాగింది. డీజే పాటలకు నృత్యాలు చేస్తూ, బాణాసంచా కాల్చి కార్యకర్తలు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని నూతన గ్రామ శాఖ అధ్యక్షులను తిరుపతి గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జోగు సురేష్, సీనియర్ నాయకులు ఎల్ల బాలకిషన్, మండల ప్రధాన కార్యదర్శి బంగ్లా రాజు, రాజశేఖర్, ప్రవీణ్, నూతన గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

శంకరపట్నం అక్టోబర్ 31 జనం సాక్షి

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం శంకరపట్నం తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంఎస్ జేఏసీ) పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. 317 జీవో అమలు చేయడంతో పాటు కారుణ్య నియామకాలు చేపట్టాలని, టీజీటీలకు నేషనల్ ఇంక్రిమెంట్లు వర్తింపజేయాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయిల వరకు నిరసన కార్యక్రమాలను విస్తరించి సమస్యలను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్, టీజీ టీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మహేందర్ ఉపాధ్యాయులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు గురుకులాల్లో సెంట్రలైజ్డ్ పర్చేజ్ విధానాన్ని రద్దు చేయాలి

ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల మూసివేతను విరమించుకోవాలి:పిడిఎస్యు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనంసాక్షి: రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న భోజన, నిత్యావసర సరుకుల సమస్యలను పరిష్కరించాలని పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు , అనంతరం పత్రిక విలేక రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డిపిసి కాంట్రాక్టర్లు సకాలంలో నాణ్యమైన సరుకులు సరఫరా చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నాకఫ్ కాంట్రాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని ,అత్యవసర

పరిస్థితుల్లో స్థానికంగా సరుకులు కొనుగోలు చేసేందుకు అధికారులకు అనుమతి, ప్రత్యేక నిధులు కేటాయించాలి.నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి, రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలి.ప్రతి హాస్టల్, గురుకులంలో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి.,విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నిత్యావసర సరుకులు సకాలంలో అందించాలి. ఎంపీ ఎమ్మెల్యేలు హాస్టల్లో బస చేయాలని, శిథిలావస్థలో ఉన్న హాస్టల్స్ కి పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, కోశాధికారి సాయినాథ్, జిల్లా కమిటీ సభ్యులు మనోజ్,పవన్ , సాయి కిరణ్ , భవాని తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటాలు కొనసాగించాలి

ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం

శంకరపట్నం అక్టోబర్ 31 జనంసాక్షి

కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య అన్నారు. శనివారం శంకరపట్నం మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయం ఆవరణలో సంఘం 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల సమ్మయ్య జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబైలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి కార్మికుల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించడం ద్వారా కార్మికుల హక్కులకు భంగం కలుగుతోందని విమర్శించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన క్లెయిమ్‌లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి తిరిగి లేబర్ బోర్డుకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేగుల కుమార్, జిల్లా నాయకులు కన్నం సదానందం, బొజ్జ సదానందం, ఎండీ బాదుల్లా, పిట్టల తిరుపతి, ఆరెపల్లి తిరుపతి, గోదారి లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, పిట్టల వెంకటయ్య, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

దుర్శెడ్‌లో బోర్‌వెల్ పనులకు భూమిపూజ

నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 31 (జనం సాక్షి)

గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరంలో అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా మెరుగుదలలో భాగంగా శనివారం ఆయన 4వ డివిజన్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా దుర్శెడ్‌లో స్థానిక కార్పొరేటర్ భూపతి రవీందర్‌తో కలిసి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 లక్షల వ్యయంతో దుర్శెడ్ నేతకాని సంఘం, క్వార్టర్స్‌లోని ఎస్సీ కాలనీలో రెండు నూతన బోర్‌వెల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ బోర్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి తోడ్పాటు అందనుంది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భూపతి రవీందర్, శ్రీధర్, సంపత్, సారయ్య, భూమయ్య, ప్రకాష్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

వేల్పూర్ అక్టోబర్ 31 జనంసాక్షి: ఆర్మూర్ మండలం లకోర గ్రామ సమీపంలోని జాతీయ రహదారి పైన శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదం లో అంక్సాపూర్ గ్రామానికి చెందిన పాశం చిన్నారెడ్డి చికిత్స పొందుతూ శనివారం రోజు

మృతి చెందినట్లు వేల్పూర్ ఎస్సై సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం సమయంలో లక్కోరా గ్రామంలోని జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం జరిగిందని,ఇందులో అంక్సాపూర్ గ్రామానికి చెందిన పాశం చిన్నారెడ్డి మధ్యాహ్నం సమయంలో ఆర్మూర్ కు సొంత కారులో బయలుదేరి వెళ్లగా, లక్కోరా గ్రామానికి చేరుకోగానే ఎదురుగా ఆర్మూర్ వైపు నుంచి మద్యం లోడుతూ వస్తున్న డీసీఎం డ్రైవరు నిర్లక్ష్యం, అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో పాశం చిన్నారెడ్డి కి గాయాలయ్యాయని వెంటనే ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించుచుండగా శుక్రవారం రాత్రి మరణించినట్లు తెలిపారు. పాశం చిన్నారెడ్డి తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

జాతీయ సేవ పథకం లో భాగంగా ఏక్తా దివాస్

భీంగల్ అక్టోబర్ 31 జనం సాక్షి:

ప్రభుత్వ జూనియర్ కళాశాల భీంగల్ నందు జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ఏక్తా దివాస్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మండలోజు నర్సింహా స్వామి తెలుగు అధ్యాపకులు మాట్లాడుతూ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా, ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ త్యాగనిరతిని, దేశ ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబించేందుకు, ఐక్యమత్యమే మన జాతి బలం,సమైక్యతే మన విజయ ఫలం, భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత,భారతీయతే మనందరి గొప్ప వారసత్వం!ఉక్కు సంకల్పానికి నిలువెత్తు రూపం,దేశ సమైక్యతకు ఆదర్శ స్వరూపం, సర్దార్ పటేల్ చూపిన మార్గం,భారత చరిత్రలో మరువలేని కావ్యం! ఇలా మీరు కూడా చేసే మీ సేవలు సమాజానికి ఎంతో విలువైనవి. అని సందేశం ఇచ్చిన అనంతరం కళాశాల ప్రిన్సిపల్ చెరుకుపల్లి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ..మీరు గొప్పగా విద్య నభ్యసించి దేశానికి మన గ్రామానికి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని అంటూనే ఈ సేవా "నాకోసం కాదు మీకోసం " అనే భావనతో మీరు సమాజంలో మీ అమూల్యమైన సేవ అందించే అవకాశం మీకు దొరకడం సంతోషకరం. ఈరోజు మన కళాశాలలో రెండు యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం అందులో ఒక యూనిట్ ప్రోగ్రాం అధికారిగా శ్రీనివాస్ మరియు రెండవ యూనిట్ ప్రోగ్రాం అధికారిగా సిహెచ్ గోవర్ధన్ ఈ సేవా కార్యక్రమాన్ని నడిపిస్తారు. ఈ జాతీయ సేవ పథకంలో భాగంగా నేడు కళాశాలలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నేటి ఏక్తా దివస్ ను జరుపుకోవడం జరిగింది. పటేల్ పట్టుదల దేశానికి వరమాయెను,జాతీయ సమైక్యతకు పునాది పడెను!
కులమత భేదాలు మన మధ్య వద్దు,ప్రాంతీయ విభేదాలు మనసుల్లో వద్దు,
సోదరభావమే మనకు నిజమైన సంపద,దేశభక్తియే మన పరమార్థం!
చేతులు కలిపితే చరిత్ర సృష్టిద్దాం,హృదయాలు కలిపితే దేశాన్ని నిలుపుదాం,
ఐక్యతా జ్యోతిని ఇంటింటా వెలిగిద్దాం,భారతమాత కీర్తిని ప్రపంచానికి చాటుదాం!
ఒక్కటిగా నడుద్దాం.. ఒక్కటిగా నిలుద్దాం,దేశ ప్రగతి కోసం సమష్టిగా పనిచేద్దాం,
పటేల్ ఆశయాలను ఆచరణలో పెడదాం,ఏక్తా దివస్ స్ఫూర్తితో నవభారతం నిర్మిద్దాం!
విద్యార్థులందరూ ఈ యూనిట్లలో ఎవరెవరైతే పేర్లను నమోదు చేసుకున్నారు వారు తమ నిస్వార్థమైన సేవను అందిస్తారని భావిస్తూ మరింత దేశ పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తు,. శుభాకాంక్షలు తెలియజేశారు కళాశాల ప్రిన్సిపల్ జయపాల్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు య శ్రీనివాస్, సిహెచ్ గోవర్ధన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఖో-ఖో పోటీల్లో సిరికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ..

జిల్లా స్థాయికి ఆరుగురు ఎంపిక

సిరికొండ, అక్టోబర్ 31 జనంసాక్షి: సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి ఖో-ఖో క్రీడా పోటీలను పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ జోనల్ స్థాయి ఖో-ఖో పోటీలను అండర్-14 బాలురు, బాలికలు, అండర్-17 బాలురు, బాలికల విభాగాల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో సిరికొండ పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి తమ పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు:

అండర్-14 బాలురు: జి. కేదార్‌నాథ్, వై. హర్షవర్ధన్.
అండర్-14 బాలికలు: డి. చిన్నారి, బి. సాత్విక.
అండర్-17 బాలురు: ఎం. రిషి.
అండర్-17 బాలికలు: పి. శ్రీనిత.

ఎంపికైన విద్యార్థులు నవంబర్ 9న నిజామాబాద్‌లోని జిల్లా స్థాయి క్రీడా మైదానంలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, పీడీ నక్క కిషన్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ మీట్‌కు నిర్ణయం

కరీంనగర్ లీగల్, అక్టోబర్ 31 (జనంసాక్షి): కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన శనివారం డిజిటల్ లైబ్రరీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించాలని అన్ని బార్ అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు ఏకాభిప్రాయంతో నిర్ణయించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్‌లో నిర్వహించనున్న వివిధ క్రీడా పోటీల వివరాలను వెల్లడించారు. ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణతో వివిధ బార్ అసోసియేషన్ల మధ్య స్నేహపూర్వక వాతావరణం, పరస్పర ఐక్యత పెంపొందుతాయని తెలిపారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించారు. చివరగా ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ సుంకే దేవకిషన్ కృతజ్ఞతలు తెలపడంతో సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ, హుజూరాబాద్, పెద్దపల్లి, గోదావరిఖని, కోరుట్ల, మెట్టుపల్లి బార్ అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీ లో జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనంసాక్షి: భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవ (ఏక్తా దివస్) వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొ. యం. యాదగిరి జాతీయ సమైక్యత, సమగ్రత మరియు ఐక్యత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని కాపాడుతూ విద్యార్థులలో సామరస్యం, దేశభక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం, దేశభక్తిని పెంపొందించే నినాదాలు చేశారు. అలాగే విద్యార్థులలో జాతీయ సమైక్యత మరియు సర్దార్ పటేల్ చేసిన సేవలపై అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, వక్తృత్వ మరియు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు రిజిస్ట్రార్ ప్రొ. యం. యాదగిరి బహుమతులు మరియు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. విజేతలను అభినందించి, ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఐక్యమైన, సామరస్యమైన మరియు ప్రగతిశీల దేశ నిర్మాణానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎం.బి. భ్రమరాంబిక, డా. ఎండి. అతీక్ సుల్తాన్ ఘోరి, డా. అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్, డా. సిహెచ్. శ్రీనివాస్, డా. ఎన్. స్వామి మరియు డా. సిహెచ్. నరసయ్య లు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)అక్టోబర్ 31: భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఆర్థికాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. భారత రాజకీయ చరిత్రలో ధైర్యానికి, దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఎన్నో సవాళ్లు ఎదురైనా దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఆమె సాగించిన ప్రస్థానం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, కార్పొరేటర్లు దేవనపల్లి చక్రపాణి, అనుమ రాములు, జాకుల దామోదర్ రావు, రమేష్ రెడ్డి, మార్క రాజు, అవినాష్ కుమార్, మహేష్, ప్రశాంత్, సంపత్, శ్రీనివాస్, రాజేశం, రాకేష్, దేవయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీల్లో మానేరు విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 31, (జనం సాక్షి): ప్రజ్ఞాభారతి కరీంనగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'యువతరానికి నిత్య ప్రేరణ పథం 150 ఏళ్ల వందేమాతరం గీతం' ప్రతిభా పాటవ పోటీల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. గీత బృందగానం, అభినయం, చిత్రలేఖనం తదితర విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సరితారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు కళలు,సాంస్కృతిక కార్యక్రమాలు,ఇతర అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకత,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి,ప్రిన్సిపల్ సరితారెడ్డి,వైస్ ప్రిన్సిపల్,కోఆర్డినేటర్లు, ఇన్‌చార్జిలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

"అల్ఫోర్స్" ఇ-టెక్నో పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31 (జనంసాక్షి) : భారతదేశ మొదటి ఉపప్రధానమంత్రి హోంమంత్రి అయిన స్వాతంత్ర సమరయోధుడు రాజనీతిజ్ఞుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 151 వ జన్మదినాన్ని పురస్కరించుకొని "అల్ఫోర్స్" ఇ-టెక్నో పాఠశాలలో జన్మదిన వేడుకలు శనివారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వల్లభాయ్ పటేల్ చిత్రపటాన్ని పూలతో అలంకరించి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కుమనిషిగా పేరుగాంచిన వల్లభాయ్ పటేల్ సేవలు అత్యంత ప్రశంసనీయమన్నారు. వల్లభాయ్ పటేల్ ఎన్నో ఉద్యమాలను విజయవంతంగా నడిపారు. ఆయన చేసిన సేవలకు గాను 1991 లో భారత ప్రభుత్వం అతని మరణానంతరం భారతరత్న తో సత్కరించింది. వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

కేశవపట్నంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

○72 వాహనాలు సీజ్.. 40 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు

○సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ

శంకరపట్నం అక్టోబర్ 31 జనంసాక్షి గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా కేశవపట్నం గ్రామంలో శనివారం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. హుజూరాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో 40 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు రెండు ప్రత్యేక స్ట్రైకింగ్ బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. గ్రామంలోని ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి అనుమానిత వ్యక్తులు, గుర్తుతెలియని వ్యక్తుల కదలికలపై ఆరా తీశారు. సరైన వాహన పత్రాలు లేని వాహనాలను గుర్తించి మొత్తం 72 వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 65 ద్విచక్ర వాహనాలు, నాలుగు త్రిచక్ర వాహనాలు, మూడు నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఏసీపీ మాట్లాడుతూ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ల ద్వారా అనుమానిత వ్యక్తులను గుర్తించడంతో పాటు అక్రమ కార్యకలాపాలను ముందుగానే అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాలను నియంత్రించడం, నేరస్థుల్లో పోలీసుల పట్ల భయాన్ని కల్పించడం ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, కొత్తగా నిర్మించిన బైపాస్ రహదారిపై నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డితో పాటు వివిధ మండలాల సీఐలు, ఎస్ఐలు, ప్రత్యేక పోలీసు బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతకు కృషి చేసిన మహానుభావులు వల్లభ్ భాయ్ పటేల్

నివాళులర్పించిన ఎమ్మెల్యే ధన్ పాల్ ఎంపీ ధర్మపురి అరవింద్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనంసాక్షి:
జాతీయ ఐక్యత కోసం కృషి చేసిన మహనుభావులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని వర్ని చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 సంస్థానాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత ఐక్యతకోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్ లో ప్రపంచంలోనే ఎత్తైన “ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ “ పటేల్ విగ్రహాన్ని నిర్మించి ఘనమైన నివాళి అందించా రన్నారు. అలాగే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి పటేల్ కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రధానంగా 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలో ఆపరేషన్ పోలో ప్రారంభించి, సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి, జగదీష్ కులకర్ణి, మల్లాయి మహేందర్, మఠం పవన్, న్యాలం సునీత రాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్ టెండర్ల ప్రక్రియ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనం సాక్షి:
తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్ లో ఈ నెల 28 న తీసుకున్న టెండర్లను 29 న హాస్టల్ మెస్ కమిటీ సమక్షంలో పూర్తి చేసి నేడు చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, వార్డెన్స్, కన్వీనర్ మరియు మూడు హాస్టళ్ల మెస్ కమిటీల ప్రతినిధుల సమక్షంలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు.ప్రతి నాలుగు నెలలకొకసారి నిర్వహించే టెండర్ల ప్రక్రియలో భాగంగా ఈరోజు చికెన్, గ్రాసరీ, కూరగాయలు, పెరుగు, పాలు తదితర సరుకుల సరఫరాకు సంబంధించి మొత్తం 13 కొటేషన్లను స్వీకరించారు. వీటిని పరిశీలించిన అనంతరం అత్యల్ప ధరలు (L1) కోట్ చేసిన సరఫరాదారులకు టెండర్లను ఖరారు చేశారు.
ఎంపికైన సరఫరాదారులు రాబోయే నాలుగు నెలల పాటు నిర్ణయించిన ధరలకే నాణ్యమైన సరుకులను నిరంతరాయంగా సరఫరా చేయాలని హాస్టల్ పర్చేస్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. పారదర్శకత, నాణ్యత మరియు విద్యార్థులకు అందుబాటు ధరల్లో మెరుగైన సేవలు అందించే విధంగా ఈ ప్రక్రియను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్లు డాక్టర్ గంగాకిషన్, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ జ్యోత్స్న, కన్వీనర్ జ్యోతి, సిబ్బంది బికోజీ, బబ్లు, పీరు, అలాగే వివిధ హాస్టళ్ల మెస్ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుజరాత్ లో రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ లో పాల్గొన్న కరీంనగర్ బృందం

కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 31 (జనంసాక్షి) :
గుజరాత్ రాష్ట్రం లోని ఏక్తానగర్ లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న జరిగిన రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ లో కరీంనగర్ కు చెందిన వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా ఏక్తానగర్ లో కేంద్ర ప్రభుత్వం జాతీయ సమైక్యత ఉత్సవాలను నిర్వహిస్తుంది. కరీంనగర్ జిల్లా నుంచి అడిషనల్ డీసీపీ పి. వెంకటరమణ ఆధ్వర్యంలో పలువురు గత రెండు రోజులుగా తొమ్మిది మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్ నుండి పెండ్యాల కేశవరెడ్డి, అన్నవరం దేవేందర్, ఏ. కిరణ్ కుమార్, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అక్కెనపల్లి నాగరాజు ,గోగుల ప్రసాద్, చీటీ అజిత్ కుమార్, కాకులమారి ప్రసూన్ రావు (విజయ్),, కొండపల్లి ప్రభాకర్ రెడ్డి లు ఉన్నారు. వీరంతా రెండు రోజుల పాటు ఏక్తా నగర్ లోని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిష్టాత్మక విగ్రహాన్ని , మ్యూజియంను సందర్శించారు. శనివారం రోజు జరిగిన పరేడ్ లో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. విశిష్టంగా జరిగిన ఈ పరేడ్ లో గుజరాత్ సంస్కృతి, అభివృద్ధికి సంబంధించిన శకటాలు ప్రదర్శించారు. ఈ ఉత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు, గుజరాత్ ముఖ్యమంత్రి మంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల నుంచి పలువురు పాల్గొన్నారు. తెలంగాణలోని పలు జిల్లాల నుంచి వివిధ రంగాల్లోని వ్యక్తులను గుజరాత్ కు ఆహ్వానించారు.

మాదకద్రవ్య రహిత యువతతోనే వికసిత భారత్ సాకారం

తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం. యాదగిరి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనంసాక్షి:
తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ యూనిట్?ఎ ఆధ్వర్యంలో ‘నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్’ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు విద్యార్థులచే డిచ్పల్లి ఎస్ హెచ్ ఓ ఆరిఫ్ మాదక ద్రవ్య రహిత సమాజం కోసం కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం. యాదగిరి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను పరిరక్షించి, ఆరోగ్య వంతమైన, సుశిక్షితమైన, బాధ్యతాయుత మైన యువ సమాజాన్ని నిర్మించడం ద్వారానే వికసిత భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకోగలమని ఉద్ఘాటించారు.దేశ ప్రగతికి యువశక్తి అత్యంత కీలకమని, యువతలో నైతిక విలువలు, సామాజిక స్పృహ, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సామాజిక శాంతికి, దేశ అభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని ఆయన వివరించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, సమాజసేవలో తమ సామర్థ్యాలను వినియోగించాలని విద్యార్థు లకు సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా విచ్చేసిన డిచ్పల్లి పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ ఆరిఫ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వల్ల ఉత్పన్నమవుతున్న సామాజిక, ఆరోగ్య, చట్టపరమైన సమస్యలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల ప్రలోభాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాల నియంత్రణలో పోలీసు యంత్రాంగంతో పాటు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, పౌర సమాజం సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సామాజిక భద్రతకు తోడ్పడాలని సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత చైతన్యవంతమైన భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.గౌరవ అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసంలో విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, క్రమశిక్షణకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్?ఎ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్ . శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నషా ముక్త్ భారత్ అభియాన్ స్ఫూర్తితో యువతలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించడం, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్?ఎఎ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హలీమ్ ఖాన్, యూనిట్?ఎఎఎ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్వామిరావు, అధ్యాపకులు డాక్టర్ రామలింగం, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ నర్సయ్య, డాక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉండాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

ఆర్జీ-2 ఏరియాలో నూరు శాతం ఉత్పత్తి లక్ష్యాల సాధన

◆ఓవర్‌బర్డెన్ వెలికితీతలో 113 శాతం ప్రగతి..

◆కార్మికులు, అధికారుల సమష్టి కృషితోనే లక్ష్యాల సాధన: జీఎం లక్ష్మీపతి గౌడ్

యైటింక్లైన్ కాలని (జనంసాక్షి)అక్టోబర్ 31: సింగరేణి సంస్థ రామగుండం ఆర్జీ-2 ఏరియాలో అక్టోబర్ మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ తెలిపారు. శనివారం ఆర్జీ-2 జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అక్టోబర్ మాసానికి సంస్థ నిర్దేశించిన 47 లక్షల 54 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 47 లక్షల 73 వేల టన్నుల ఉత్పత్తిని సాధించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఓవర్‌బర్డెన్ వెలికితీతలో 18 లక్షల 50 వేల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 20 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 113 శాతం ప్రగతిని నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-2 ఏరియాకు 99 లక్షల 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించారని, మధ్యలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి నిర్దేశిత లక్ష్యాన్ని తప్పకుండా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.అక్టోబర్ మాసంలో లక్ష్యాల సాధనకు సహకరించిన అధికారులు, కార్మికులకు ఆయన అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి సంస్థ మనుగడకు, దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం రాముడు, ఏజీఎం ఐఈడీ చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ ఏవీఎంఎస్ చంద్రశేఖర్, వకీల్‌పల్లి గని ఏజెంట్ నెహ్రూ, డీజీఎం ఈఅండ్ఎం రామ్‌రెడ్డి, డీజీఎం వెంకట రామచంద్ర, పర్సనల్ హెచ్ఓడీ వేణుగోపాల్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, డీవైపీఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పీఓ సింగ్ శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటాన్ని వస్త్రంతో కప్పారనే ఆరోపణలపై కేసు

మామిడాలపల్లిలో ఘటన

విచారణ చేపట్టిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి

వీణవంక అక్టోబర్ 31(జనం సాక్షి)

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి మామిడాలపల్లి గ్రామానికి చెందిన దరిపెల్లి సురేష్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేశారు.ఇట్టి ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం,మామిడాలపల్లి గ్రామ బస్టాండ్ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం గతంలో శంకుస్థాపన చేసిన స్థలంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయగా,ఇదే నెల10-10-2026న ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన కొందరు మహిళలు బతుకమ్మ ఆడుకునే సమయంలోచిత్రపటాన్ని వస్త్రంతో కప్పినట్లు ఆరోపించారు.ఇట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ ప్రశ్నించగా, సంబంధిత మహిళలు కల్లెపు కోమల,కల్లెపు అమృతమ్మ, గొట్టిముక్కుల విమల,అపరాద రాజేశ్వరి,చింతల నిర్మల,కరాద వనజ, ఇట్టి విషయంపై నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు,అలాగే చిత్రపటాన్ని అక్కడి నుంచి తొలగించాలని పేర్కొన్నట్లు ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి ఎక్స్‌ప్రెస్ ఎఫ్ఐఆర్ జారీ చేశారు.ఈ కేసు దర్యాప్తు అధికారిణి హుజురాబాద్ ఏసిపి మాధవి సంఘటన స్థలాన్ని పరిశీలించి,సాక్షులను విచారించారు. సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తదితర ఆధారాలను సేకరించి,దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు.

విద్యార్థుల భద్రతకు పెద్దపీట

సొంత నిధులతో పాఠశాలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

సిరికొండ, అక్టోబర్ 31 జనంసాక్షి:

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో నాలుగో వార్డు సభ్యులు మొగిలి సుప్రియ, నర్సయ్య తమ సొంత నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాల ప్రాంగణంలో భద్రతా పర్యవేక్షణను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని భావించి సొంత ఖర్చులతో ఈ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మానస శ్రీధర్ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా పాఠశాల పరిసరాల్లో జరిగే కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతతో పాటు పాఠశాల ఆస్తుల పరిరక్షణకు కూడా ఇవి ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు.

ప్రతి ఇంటికీ మొక్క.. పచ్చదనమే లక్ష్యం

సిరికొండ, అక్టోబర్ 31 జనంసాక్షి:

పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో సిరికొండ మండలంలోని జంగిలోడి తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య గంగాధర్ ప్రతి ఇంటికీ ఒక మొక్క నాటాలని పిలుపునిస్తూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు మొక్కలను అందజేశారు.ప్రతి కుటుంబం మొక్కను నాటి సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సర్పంచ్ కోరారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటికీ మొక్కలు అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

కమ్మర్పల్లి అక్టోబర్ 31(జనంసాక్షి)

దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని కమ్మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉప్లూర్ గ్రామంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ దేశానికి ప్రధానిగా ఇందిరా గాంధీ దేశంలో పేదరిక నిర్మూలన కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. నేటి నాయకులందరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి మోహన్ రెడ్డి ఉప్లూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక నరేష్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, ఉపసర్పంచ్ తక్కురి శేఖర్,జిల్లా మాజీ కార్యదర్శి తిప్పిరెడ్డి, శ్రీనివాస్ కొడిమ్యాల సత్య గౌడ్ కమ్మరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సల్లూరు గణేష్ మండల ఉపాధ్యక్షుడు వన్నెల రాజేశ్వర్ మండల కార్యదర్శి తక్కురి రాజశేఖర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏనెడ్ల గంగారెడ్డి వార్డ్ మెంబర్ సాదుల్ల,ఫారుక్, జక్కుల అనిల్, ముఖీమ్, ఆంజనేయులు, రంగుల రాజేశ్వర్,నీరటి ఉమేష్, సల్మాన్,ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

జాగిర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్

భీంగల్ అక్టోబర్ 31 జనంసాక్షి:

భీంగల్ మండలంలోని జాగిర్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శనివారం ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాలలో మౌలిక వసతులు, టాయిలెట్ల నిర్మాణం, మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో 10 వ తరగతి విద్యార్థులతోమాట్లాడుతూ సిలబస్ ప్రకారం ఎప్పటికప్పుడు చదువుకోవాలని 600 మార్కులు తెచ్చుకోవడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భూసార పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం

రైతులకు ‘ఖేతి బచావో అభియాన్-2026’పై అవగాహన

హుజూరాబాద్, అక్టోబర్ 31 (జనంసాక్షి):

రైతులు భూసారాన్ని పరిరక్షించుకుంటూ, శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలని జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్ సూచించారు. హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామపంచాయతీ కార్యాలయం లో ‘ఖేతి బచావో అభియాన్-2026’లో భాగంగా శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో నేల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, భూసార పరీక్షలు చేయించుకున్న తర్వాతే పంటలకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగించాలని సూచించారు. విచ్చలవిడిగా ఎరువులు వాడకుండా సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. రైతులు నేల స్వభావం, పంట అవసరాలను గుర్తించి వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించాలని తెలిపారు. భూసార పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులోనూ అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయ్, ఏఈఓ అనూషతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నిరుపేద ఆటో కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి డ్రైవర్లు

మంథని, అక్టోబర్ 31, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లామంథని పట్టణంలోని మూడో వార్డు అంబేద్కర్ నగర్ చెందిన బూడిద శంకర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ, కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. శనివారం మైత్రి ఆటో యూనియన్ సభ్యులందరూ ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యాన్ని అందించి, చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. బూడిద శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలనే ఆలోచన తో మైత్రి ఆటో యూనియన్ తరపున 5,000 రూపాయలు, గంగా అడ్డా డ్రైవర్లు 5,200, లోకల్ అడ్డా డ్రైవర్లు 12 వేల రూపాయలు, మైత్రి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు, న్యాయవాది పులి అశోక్ కుమార్ 500 రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు. తోటి డ్రైవర్ కుటుంబ పరిస్థితిని గుర్తించి ఆర్థిక సహాయం అందించిన ఆటో డ్రైవర్లకు కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షులు గడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తుంగల రాజు, కోశాధికారి పెంటరి రాజు, గంగా అడ్డా కార్యవర్గ సభ్యులు బడికెల శ్యామ్, లోకల్ అడ్డా కార్యవర్గ సభ్యులు, నక్క శ్రీనివాస్, ఆటో యూనియన్ సోషల్ మీడియా ఇంచార్జ్ మాదేశి శ్రావణ్ కుమార్, సీనియర్ ఆటో డ్రైవర్లు తుంగల శ్రీనివాస్, జంజర్ల శ్రీనివాస్, ఏగోలపు సమ్మయ్య, దూడపాక మల్లేష్, శ్యామల రమేష్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో రాష్ట్రీయ ఏక్తా దివస్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 జనంసాక్షి: రాష్ట్రీయ ఏక్తా దివస్ ను పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు తదితరులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, అధికారులు, సిబ్బందిచే జిల్లా రెవెన్యూ అధికారిణి గీత ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు

ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్

భీంగల్ అక్టోబర్ 31 జనంసాక్షి: భీంగల్ మండలం జాగిరాల గ్రామంలో ఇంటింటికి ఇంకుడు గుంతల పనులు కమ్యూనిటీ సోక్ పిట్ డ్రైనేజ్ ఎండ్ పాయింట్ సోక్ పిట్ పనులను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ పరిశీలించారు. గ్రామంలో విబీజీ రాంజీ లో చేపడుతున్న 20 ఇంకుడు గుంతలను పరిశీలించి నవంబర్ 30 లోపు 100 ఇంకుడు గుంతలను పూర్తి చేసి భూగర్భ జలాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో చేపడుతున్న ౹ాఓ లో నిర్మిస్తున్న డ్రైనేజ్ చివర పాయింట్ లో ఇంకుడు గుంతను త్వరితగతిన పూర్తి చేయాలని పాలకవర్గాన్ని కోరడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, ఏపీఓ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ మేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఏరియాలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం: జీఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్

యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)అక్టోబర్ 31: భారత ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆర్జీ-2 ఏరియాలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జీఎం లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని వివిధ సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశ నిర్మాణానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత, సమైక్యత కోసం పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ ప్రజలందరిలో జాతీయ భావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ అభివృద్ధి, ప్రగతి, సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఐక్యతా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ నిర్వహించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని, ప్రజల మధ్య సోదరభావం, సామరస్యం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ రాజరత్నం, ఎస్ఓ-2 జీఎం రాముడు, ఏరియా అధికార ప్రతినిధి ఎన్. వేణుగోపాల్, ఆర్జీ-2 ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా తరలిరండి.. స్వామిజీ ఆశీస్సులు పొందండి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

నేడు మంథని నియోజకవర్గానికి విచ్చేయనున్న శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు

మంథని, అక్టోబర్ 31, (జనంసాక్షి): అవధూత దత్త పీఠాధిపతి పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారు నవంబర్ 1వ తేదీన ధన్వాడ, మంథని పట్టణాల్లో పర్యటించనున్న నేపథ్యంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామిజీ ఆశీస్సులు పొందాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పిలుపునిచ్చారు. శనివారం మంథని పట్టణంలో నిర్వహించిన సమావేశంలో శ్రీను బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మైసూర్ నుంచి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారిని మంథని నియోజకవర్గానికి తీసుకువస్తున్నారని తెలిపారు. స్వామిజీ వారు జ్ఞానాన్ని, భక్తి మార్గాన్ని బోధిస్తూ ఎంతోమంది భక్తుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. పరమ పూజ్యులైన స్వామిజీ వారి దివ్య దర్శనం, ఆశీస్సులు పొందే అవకాశం ధన్వాడ, మంథని ప్రాంత ప్రజలకు దక్కడం ఎంతో మహాభాగ్యమని అన్నారు. వారి ఆశీస్సులతో ప్రతి ఇంటా శాంతి, సంతోషం, ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

స్వామిజీ పర్యటన సమయాలు:

- ఉదయం 10:00 గంటలకు: ధన్వాడ గ్రామం.
- మధ్యాహ్నం 2:00 గంటలకు: మంథని పట్టణంలోని శివకిరణ్ గార్డెన్స్.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామిజీ వారి ఆశీస్సులు పొందాలని దుద్దిళ్ల శ్రీను బాబు కోరారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల చైర్మన్లు, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతి నిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల వ్యవసాయ అవసరాలకు సహకార సంఘం ద్వారా దీర్ఘకాలిక రుణాలు

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, అక్టోబర్ 31, (జనంసాక్షి) : రైతుల ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ద్వారా సంఘ సభ్యులకు దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. శనివారం సంఘ కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య ల చేతుల మీదుగా రూ. 26 లక్షల విలువగల దీర్ఘకాలిక రుణాల చెక్కులు అందజేశారు. షీప్ లోన్ కింద మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన జీల్ల వజ్రమ్మ కు రూ.5 లక్షలు, కర్షకమిత్ర ద్వారా విలోచవరం గ్రామానికి చెందిన కొండ శంకరయ్యకు రూ.10 లక్షలు, కొండ సమర సేన్ కు రూ.5 లక్షలు, నాగారం గ్రామానికి చెందిన మారేపల్లి భాస్కర్ రెడ్డి కి రూ.6 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ పెట్టుబడులతో పాటు ఇతర అవసరాలకు ఆర్థిక చేయూత అందించేందుకు సంఘం ద్వారా వివిధ రకాల దీర్ఘకాలిక రుణాలు అందజేస్తున్నా మని తెలిపారు సంఘ సభ్యులు ఈ రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.అర్హులైన సంఘ సభ్యులు అవసరమైన పత్రాలతో పీఏసీఎస్ మంథని కార్యాలయాన్ని సంప్రదించి రుణ సదుపాయాలను పొందా లని కొత్త శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎల్‌పీ గనిని సందర్శించిన డైరెక్టర్ (ఈ అండ్ ఎం)

రామగిరి జనం సాక్షి అక్టోబర్ 31:
సింగరేణి అడ్రియాల లాంగ్‌వాల్ (ఏఎల్‌పీ) గనిని శనివారం డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలను సందర్శించి, లాంగ్‌వాల్ మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. ముఖ్యంగా గనిలో బొగ్గు ఉత్పత్తికి వినియోగిస్తున్న ఆధునిక యంత్రాలు, వాటి పనితీరు, యాంత్రిక పరికరాల నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. గనిలో యంత్రాల నిరంతర పనితీరును కొనసాగించేందుకు తీసుకుంటున్న చర్యలు, యంత్రాల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాల గురించి, 4వ ప్యానల్ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గని కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో కొనసాగుతున్న కార్యకలాపాలు, ఉత్పత్తి లక్ష్యాలు, యంత్రాల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించిన వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ బాలరాజు, మేనేజర్ పెంచలయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకే ప్రాధాన్యం ఇవ్వాలి

ఖేత్ బచావో అభియాన్‌లో రైతులకు ఏఓ ప్రజాపతి సూచన

సదాశివనగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):
యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి సూచించారు. సదాశివనగర్ మండలం తిమ్మాజివాడి గ్రామంలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ (సాగుభూమి సంరక్షణ) కార్యక్రమంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ ప్రజాపతి మాట్లాడుతూ.. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని, పంట మార్పిడి పాటించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం, నీటి సంరక్షణ, పంట అవశేషాల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని తెలిపారు. యాసంగిలో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలైన మొక్కజొన్న, జొన్న, శనగ, సజ్జ, పెసర, మినుము పంటలను సాగు చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే సాగు ఖర్చులు తగ్గించుకోవడం తో పాటు నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపేట భవాని సాయిలు, ఉపసర్పంచ్ జె. రవీందర్ రావు, ఏఈఓ ఎం.సురేందర్ రైతులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో మిషన్ భగీరథ గుంతలను పూడ్చిన సిద్ధపల్లె సర్పంచ్

కమాన్ పూర్, అక్టోబర్ 31, (జనంసాక్షి) :
మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటికి నల్ల కనెక్షన్ కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామంలో ప్రధాన రహదారిని గజానికి ఒక గుంత తవ్వారు. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు అటువైపు వెళ్లే ప్రయాణికులు గుంతలతో తీవ్ర ఇబ్బందులు, అనారోగ్యాల పాలవుతున్నారు. కాగా ప్రస్తుత సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ స్పందించి.. తన సొంత ఖర్చులతో ఇసుక సిమెంట్ తో కలిపి గుంతలను పూడ్చి వేయించారు. దీంతో ఇన్ని రోజులుగా ప్రయాణికులు, ప్రజలు పడుతున్న గుంతల కష్టాలు తీరనున్నాయి.

తక్కువ నీటితో సాగు చేయగలిగే పంటలపై రైతుల దృష్టి సారించాలి

కమాన్ పూర్, అక్టోబర్ 31, (జనంసాక్షి) : జిల్లా కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయతీ ఆవరణలో ఖేత్ బచావో అభియాన్ (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. రామకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా ఉద్యాన శాస్త్రవేత్త డా. బి. భాస్కర్ రావు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రానున్న సీజన్ లో తక్కువ నీటితో సాగు చేయగలిగే పంటల రకాలు, యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి గురించి వివరించారు. అధిక ఆదాయాన్నిచ్చే కూరగాయలు, ఆయిల్ పంటలు సాగు చేయాలని సూచించారు. కూరగాయలలో బెండ, అలసంద, గోరుచిక్కుడు, అదనపు ఆదాయానిచ్చే బీర, సొర లాంటి పంటలు సాగు చేయాలన్నారు. బిందు సేద్యం, మల్చింగ్ పద్ధతి వల్ల నీరు ఆదా అవడంతో పాటు కలుపు నివారణ జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు ప్రతి నెలా ఆదాయం వస్తుందని, వరి, పత్తి పంటలతో పోలిస్తే 2-3 రెట్లు ఎక్కువ ఆదాయం వస్తుందని, అందులో అంతర పంటలు కూడా సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపల్లి సర్పంచ్ బంగారి కళ్యాణి మహేష్, ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్, ఏఈఓ నవీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి

సిరికొండ, అక్టోబర్ 31(జనం సాక్షి):
మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసుకోవాలని ఏడీఏ అంజి ప్రసాద్ అన్నారు. సిరికొండ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో రైతులకి ఆర్ పి ల్ ఆధారిత శిక్షణ లో నూనె గింజల సాగుని ప్రోత్సహించడం పై తక్కువ నీటితో ఆరుతడి పంటలు, చిరుధాన్యల సాగుపై విస్తరించడం పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాల తగ్గిపోయే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు సంప్రదాయ పద్ధతిలో పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఉద్యానవన అధికారి రోహిత్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు ప్రాముఖ్యతను, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు ప్రోత్సాహకాలను వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు ప్రాముఖ్యతను కూడా రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో యిఓం డైరెక్టర్ దేఘం లక్ష్మి, గోగు సురేష్, ఒఖా లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

వీణవంక లో ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి వేడుకలు

◆ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

◆కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి

వీణవంక అక్టోబర్ 31(జనంసాక్షి)
వీణవంక భారత మాజీ ప్రధానమంత్రి,ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు కార్యక్రమాన్ని వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. దేశ సమగ్రత,ఐక్యత,అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవ,కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయాకరణ,హరిత విప్లవానికి ప్రోత్సాహం,వ్యవసాయ రంగ అభివృద్ధి వంటి కీలక నిర్ణయాల్లో ఆమె పాత్ర ఉందని

గుర్తుచేశారు. దేశంలో పేదరిక నిర్మూలన,సామాజిక న్యాయం,మహిళా సాధికారతకు సంబంధించిన అంశాలకు ఆమె తన పాలనలో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలోనూ భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు,ఆమె తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని నాయకులు తెలిపారు. ఆమె ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గంగాడి రాజిరెడ్డి,చిన్నాల ఐలయ్య యాదవ్, గంగాడి తిరుపతిరెడ్డి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్,సర్పంచులు అందే శ్రీమతి కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి రషీద్,మాదాసి సునీల్ మాజీ సర్పంచులు ఎల్లారెడ్డి రమేష్,కర్ర తిరుపతిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ, ఉప సర్పంచ్ మడ్డి మహేష్,మాజీ ఉపసర్పంచ్ మారముల రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్,ప్రజాధనం ఆర్టిఐ యాక్ట్ ద్వారా నిధుల వివరాలు కోరుతూ కమిషనర్ రమేష్ కు బిజెపి నేతల వినతి పత్రం

సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) :
భారతీయ జనతా పార్టీ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ నూతన పాలక వర్గం ఫిబ్రవరి 17 2026 నుండి అభివృద్ధి కోసం విడుదల అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులపై పూర్తి వివరాలు వెల్లడించాలని, విడుదలైన నిధుల వివరాలు, వాటి వినియోగంపై పారదర్శకతతో వివరణ కోరుతూ,సుల్తానాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ టి. రమేష్ వివరాలు ఇవ్వాలని బిజెపి నాయకులు శనివారం వినతి పత్రం సమర్పించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎంతమేర నిధులు విడుదలయ్యాయి? ఏయే పనులకు ఎంత ఖర్చు చేశారు? ఇంకా ఎంత నిధులు మిగిలి ఉన్నాయి? చేపట్టిన పనుల వివరాలు ఏమిటి? అనే అంశాలపై పూర్తి సమాచారాన్ని కోరుతూ, ఆర్.టి.ఐ చట్టం ద్వారా ఫారం ఏ కింద సమాచార హక్కు దరఖాస్తు సమర్పించి వివరాలు కోరారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ.. ప్రజల సొమ్ము ప్రజల అభివృద్ధికి ఎంత వరకు వినియోగించబడిందో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్న ఉద్దేశంతో ఈసమాచారాన్ని కోరడం జరిగిందనీ ప్రజలకు నిజాలు తెలియాలన్నారు. అభివృద్ధి పనుల లెక్కలు ప్రజల ముందు ఉండాలి.ప్రజాధనానికి పూర్తి జవాబుదారీ తనం ఉండాలనీ వినోద్ పత్రంలో కోరారు. ఈకార్యక్రమములో మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్. జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చిట్టవేణి సదయ్య, ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు భూసారపు సంపత్, గజబింకర్ పవన్, నాయకులు బుర్ర సతీష్ గౌడ్,పేరుక రమేష్,అరవింద్ రెడ్డి, అమీరీశెట్టి తిరుపతి,తదితరులున్నారు.

జెండా గద్దెతో రాజకీయాలు వద్దు..

గ్రామ అభివృద్ధికి బీజేపీ ఎప్పుడూ ముందుంటుంది బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్

గన్నేరువరం, అక్టోబర్ 31 (జనంసాక్షి):
గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న భారతీయ జనతా పార్టీ జెండా గద్దెను కూల్చివేయవద్దని అభ్యంతరం తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ.. గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న బీజేపీ జెండా గద్దెను తొలగించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ఈ విషయంపై గ్రామ కార్యదర్శి, సర్పంచ్ లకు లిఖితపూర్వకంగా అభ్యంతర పత్రం అందజేశామని, రాజకీయ కక్షలకు తావులేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలని కోరామన్నారు. బీజేపీ జెండా గద్దె అనేది కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదు, పార్టీ గౌరవానికి, కార్యకర్తల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని వేళలా బీజేపీ ముందుంటుందని, కానీ పార్టీ జెండా గద్దె విషయంలో అనవసర రాజకీయాలు చేయడం తగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మండల ప్రధాన కార్యదర్శులు బొమ్మాడి సురేందర్ రెడ్డి, నాయకులు గాజ నరసింహస్వామి,గాద వెంకన్న, పుల్లెల జగన్ మోహన్, చాడ రాజిరెడ్డి, తాళ్లపల్లి పరశురాం, గుడెల్లి మల్లేశం, సాయిని మల్లేశం, పొలం కనకయ్య, హరీష్, పొలం వేణు, అభిలాష్, సాయి గణేష్, ముదిగంటి జలపతి రెడ్డి, మంచాల విట్టల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు

ముస్తాబాద్ అక్టోబర్ 31 (జనంసాక్షి)
వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారిని కలిసి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఏఎంసి అవకాశం కల్పించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ అరుట్ల మహేష్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు. ఈ సందర్భంగా ఆరుట్ల మహేష్ రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని వారు తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ సర్పంచ్ మాదాసు అనిల్ ,రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి ,ఉప సర్పంచ్ తాడేపు కొమురయ్య, వైస్ చైర్మన్ సడిమెల్ బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ లు గూడ సిద్ధారెడ్డి ,అన్నమేని రాజు ,గాంత రాజు, పోచమ్మల వనిత ,సద్ది మధు ,ముక్క నరసింహులు, బత్తుల నవీన్, డాకూరి మహేందర్, ఊరటి ప్రశాంత్ ,కుంభాల యాదగిరి రెడ్డి ,చేపూరి రమేష్, ఎదునూరి భాను ,పోతారం వంశీ , మెనీగని వివేక్ తదితరులు పాల్గొన్నారు.

కుల బహిష్కరణకు తెరదించిన ఎస్ఐ నరేందర్ రెడ్డి

- ఇరు వర్గాలను కలిపిన పోలీసులు - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

గన్నేరువరం, అక్టోబర్ 31 (జనంసాక్షి):
గన్నేరువరం మండలంలోని చాకలివానిపల్లె గ్రామ పరిధిలోని కూనవానిపల్లె లో చోటుచేసుకున్న కుల బహిష్కరణ వివాదానికి పోలీసులు తెరదించారు. కూనవానిపల్లికి చెందిన కూన భారతి అనే మహిళను బతుకమ్మ వేడుకల రోజు బతుకమ్మను పెట్టనివ్వకుండా పక్కకు తొలగించి అవమా నించారని, కులం నుండి బహిష్కరించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై తిమ్మాపూర్ సీఐ విచారణ అనంతరం శుక్రవారం గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్ఐ నరేందర్ రెడ్డి చొరవతో ఇరు వర్గాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించి, రాజీ కుదిర్చారు. ఇకపై ఎలాంటి కుల బహిష్కరణలు, వివక్ష చూపవద్దని ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ఐ చొరవతో సమస్య సామరస్యంగా పరిష్కారం కావడంతో గ్రామస్తులు, బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుల వివక్ష లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎస్ఐ సూచించారు.

రైతులు ఆరుతడి పంటలే వేయాలి

జాడి సహకార సంఘం చైర్మన్ ఎంఎం సుందర్ రాజ్

బోధన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) :
ఎనీనో ప్రభావం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు సాగర్ నీటిమట్టం గణనీయంగా తగ్గుతున్న విషయం తెలిసిందేనని జాడి సొసైటీ చైర్మన్ మల్లవరపు సుందర్ రాజు అన్నారు. శనివారం జాడి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు చేశారు.రైతులు ప్రభుత్వ సూచనల మేరకు ఆరుతడి పంటలు వేయడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి రాయితీపై విత్తనాలను పంపిణీ చేయవలసిందిగా రైతులు వ్యవసాయ అధికారుల దృష్టికి తెచ్చారు. ఒక రైతుకు ఒక బస్తా ఇవ్వకుండా అవసరమైనన్ని విత్తనాల బ్యాగులను ఇవ్వాలని రైతులు తెలిపారు. ప్రభుత్వం ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచి పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా జీలుగ విత్తనాలను ఏప్రిల్ మే నెలలో ఇవ్వవలసిందిగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జూన్, జూలైలో ఇవ్వడం వలన ఉపయోగముండదని రైతులు పేర్కొన్నారు. ఏప్రిల్ మే నెలలో ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తామని వ్యవసాయ అధికారులు రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గోగినేని జ్యోతి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఉమ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

20వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్- 2026కు నామాపూర్ విద్యార్థి ఎంపిక

ముస్తాబాద్ అక్టోబర్ 31 (జనంసాక్షి)
ముస్తాబాద్ మండలం నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గుగ్గిళ్ల హర్షవర్ధన్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. అక్టోబర్ 2 న సిరిసిల్ల మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్?14 విభాగం ట్రైయాతలాన్, బి (60 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, ఒక కిలో షాట్‌పుట్ బ్యాక్ త్రో) ఈవెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించాడు. జిల్లా స్థాయిలో సాధించిన అత్యుత్తమ ప్రదర్శన ఆధారంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు తాజాగా విడుదల చేసిన ఎంపికైన క్రీడాకారుల జాబితాలో హర్షవర్ధన్‌కు చోటు లభించింది.నవంబర్ 14 నుంచి 16 వరకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్ సమీపంలోని సదాశివపేట, వోక్సెన్ యూనివర్సిటీలో నిర్వహించనున్న 20వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్2026 లో హర్షవర్ధన్ పాల్గొననున్నాడు.విద్యార్థి సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంత రెడ్డి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు కుంట శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. జాతీయ స్థాయిలోనూ హర్షవర్ధన్ ప్రతిభ కనబరిచి పతకం సాధించాలని ఆకాంక్షించారు.

ఛలో ఢిల్లీ । రాంలీలా మైదానంకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

బోధన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) :
చలో ఢిల్లీ రాంలీల మైదానం క బోధన్ కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ మేరకు శనివారం బోధన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ ల ఆధ్వర్యంలో బోధన్ ఉమ్మడి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ఢిల్లీ వెళ్లారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్ల పేర్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మన ఓటును కాపాడేందుకు రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, ఏఎంసీ చైర్మన్ నాగేశ్వర రావు, బోధన్ టౌన్ ప్రెసిడెంట్ ఆంకు దాము, అల్లే రమేష్, పోతారెడ్డి గారు, ఎన్ఎస్యూఐ బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఇమ్రాన్, తలారి నవీన్ లు ఢిల్లీకి బయలుదేరారు.

ప్రజల ఆరోగ్యం భద్రత మా లక్ష్యం

- కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్

- వైద్య శిబిరానికి మూడవ వార్డులో మంచి స్పందన

సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) : ప్రజల ఆరోగ్యం భద్రత తమ లక్ష్యమని, మూడవ వార్డులో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ అన్నారు. శనివారం మూడవ వార్డులో వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఏర్పాటు చేయగా, వైద్య శిబిరానికి మూడవ వార్డులో మంచి స్పందన లభించిందని కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ తెలిపారు. వైద్య శిబిరంలో మూడో వార్డు ప్రజలకు పలు రకాల పరీక్షలు చేసి, అవసరం ఉన్నవారికి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మూడవ వార్డు లో ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్న, ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు గాను కౌన్సిలర్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రోజా, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

దాసరికి దుబ్బపల్లి వద్ద ఘన స్వాగతం

సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) : విదేశీ (అమెరికా)పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న సందర్భంగా దాసరి పుష్పలత- మనోహర్ రెడ్డి మాజీ శాసన శాసనసభ్యులు,కి దుబ్బపల్లి వద్ద సర్పంచ్ ది కొండ భూమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఉమ్మెంతల శోభారవీందర్ రెడ్డి, ఐతరాజుపల్లి ఉపసర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, దుబ్బపల్లి ఉపసర్పంచ్ తిపారపు రాజయ్య, దుబ్బపల్లి మాజీ సర్పంచ్ కల్వల శ్రవణ్, ఐతరాజుపల్లి బి ఆర్ ఎస్ నేతలు దాసరి సత్యనారాయణ రెడ్డి, ఎర్రం రమణ రెడ్డి,దాసరి అశోక్ రెడ్డి, పబ్బతి ,కల్వల భీమయ్య, జాతరగొండ పోచాలు రాజిరెడ్డి, ఎర్రం సత్యనారాయణరెడ్డి, దాసరి రాజి రెడ్డి, కటకం ఆంజనేయులు, మొల్గూరి మహేష్ నల్ల శంకర్ రెడ్డి, నల్ల చంద్ర రెడ్డి, నల్ల రాజి రెడ్డి,నల్ల రవీందర్ రెడ్డి,దాసరి రమణ రెడ్డి,న్యాతరి ఓదేలు,దాసరి శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు, దుబ్బపల్లి బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.బిఆర్ఎస్ సీనియర్ యువనేత పురం రమణ,మొల్గూరి అంజయ్య గౌడ్,ఆసరి రాజయ్య యాదవ్,రాజు,తదితరులు వేరువేరుగా ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థినికి ఎస్ జి ఎఫ్ ఐ,షాట్ పుట్ లో గోల్డ్ మెడల్

సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) : కరీంనగర్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ అథ్లెటిక్స్ లో షాట్ పుట్ విభాగంలో శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థిని రేండ్ల శ్రావ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు.ఈ విద్యార్థిని అండర్ 16 విభాగం నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం కావడంతో, విద్యార్థినిని,నీ కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్,బాలు కళాశాల పిడి డి.సతీష్ అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థిని అభినందించారు.

అంచలంచెలుగా ఎదుగుతున్న గొంగోని శంకరయ్య గౌడ్

- తెలంగాణ రక్షణ సేన ఫ్యాక్స్ సొసైటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బొంగోని శంకరయ్య గౌడ్ ఎన్నిక

- తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియామకం

సుల్తానాబాద్,అక్టోబర్ 31 (జనంసాక్షి) : మండలంలోని తొ గ్రరాయి గ్రామానికి చెందిన, బొంగోని శంకరయ్య గౌడ్ అంచలంచెలుగా ఎదుగుతున్నారు. అనతి కాలంలోనే టిఆర్ఎస్ పార్టీలో చేరి క్రియాశీలక పాత్ర పోషించడంతో, మంచి గుర్తింపు పొందాడు. టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత, బొంగోని శంకరయ్య గౌడ్ కు మంచి గుర్తింపునిచ్చి, తెలంగాణ రక్షణ సేన ఫ్యాక్స్, సొసైటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా, తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా నియమించారు. తన నియామకానికి సహకరించిన, అధినేత్రి కల్వకుంట్ల కవితక్క కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, నా నియామకానికి సహకరించిన నా గురువు తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు లకావత్ రూప్సింగ్ కి, తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వీరన్న కి, సీనియర్ నాయకులు పుష్కూరి శ్రీకాంత్ రావు కి,జాగృతి అధ్యక్షురాలు మాధవి, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పడాల మనోజ గౌడ్, హెచ్ ఎం ఎస్ సెక్రటరీ జనరల్ రియాజ్ అహ్మద్, పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పారపు సారయ్య,టిఆర్ఎస్ రైతు రాష్ట్ర అధ్యక్షులు పొన్నమనేని బాలాజీ రావు కి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శిరవేణి స్వప్న నాగరాజు కు టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ సలేంద్ర కొమురయ్య యాదవ్ తో పాటు సహచర తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర జిల్లా నాయకులకు, బొంగోని శంకరయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

అమెరికా పర్యటన ముగించుకుని పెద్దపల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,పుష్పలత

పెద్దపల్లి,అక్టోబర్ 31(జనంసాక్షి) అమెరికా పర్యటన ముగించుకుని శనివారం పెద్దపల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి మనోహర్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి బస్టాండ్కు చేరుకున్న దాసరి మనోహర్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి కూడలి వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అమెరికా పర్యటన ముగించుకుని పెద్దపల్లికి వచ్చిన తమ నాయకుడికి ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బస్టాండ్ పరిసరాల్లో సందడి నెలకొంది.పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు దాసరి మనోహర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ,ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి మమతా-ప్రశాంత్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం

మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

సుల్తానాబాద్,అక్టోబర్ 31(జనంసాక్షి) : భారత మాజీ ప్రధానమంత్రి, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నెహ్రూ విగ్రహం వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ ప్రధానిగా ఆమె తీసుకున్న నిర్ణయాలు,దేశ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి విశేష సేవలందించారని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఆమె చేసిన కృషి, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆమె సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఇందిరా గాంధీ ఆశయాలు, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్,గాదాసు మంజుల రవీందర్, చిలుక సతీష్, కల్లెపల్లి జానీ, సర్పంచులు గుండేటి దేవేందర్, ఒగుల పూజా రాజేందర్, కర్రె గట్టయ్య, నామని రాజిరెడ్డి, మేకల పోచాలు, కర్రె కవిత కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమిరిశెట్టి రాజలింగం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి, మోబిన్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

గోవింద నామస్మరణతో మారుమోగిన నింబాచాల లక్ష్మి నరసింహ స్వామి ఆలయం

భీంగల్ అక్టోబర్ 31 జనం సాక్షి: ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ బద్రీనాథ్ గా పిలిచే శ్రీ లింబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గోవిందా మారుమోగిపోయింది. శనివారం కావడంతో భక్తుల రద్దీతో కిటకిటలాడింది.ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి.భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు శ్రీ లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భీంగల్ గ్రామ నుండి కాకుండా నిజామాబాద్ జిల్లా, మహారాష్ట్ర , మెట్పల్లి, కోరుట్ల, నాందేడ్, ధర్మారం, జగిత్యాల, తదితర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు మరికొందరు కాలినడకన స్వామివారి కొండమీది వచ్చారు.ఇక్కడే కొందరు వంట చేసుకుని ఉపవాసం ఉండి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

వందేమాతరం చిత్రలేఖన పోటీల్లో పారమిత విద్యార్థినికి ప్రథమ బహుమతి

పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31 (జనం సాక్షి) :

కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం గీతం సార్ధ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన చిత్రలేఖన పోటీల్లో స్థానిక నగరంలోని పద్మనగర్, పారమిత హెరిటేజ్ పాఠశాల కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని హాజికా అబిద్ ప్రథమ స్థానాన్ని సాధించింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ తెలిపారు. వందేమాతరం గీతం స్ఫూర్తితో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థిని హాజికా అబిద్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, కె. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, దేశభక్తిని పెంపొందించే ఇటువంటి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్ ప్రదీప్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

మల్యాల అక్టోబర్ 31 (జనం సాక్షి)

మల్యాల,రామడుగు,గంగాధర మండలాలకు చెందిన రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం అధ్యయన యాత్ర నిర్వహించారు. జగిత్యాల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని పలు గ్రామాల రైతులతో కలిసి మెట్పల్లి మండలం మెట్ల చిట్టపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిస్సమరియ, సిస్టర్ అరుణలతో పాటు సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, రమణారెడ్డి, శంకర్, హరినాథ్, లలితమ్మ, రూప, స్రవంతి, రమేష్, మౌనిక, గంగ, సరిత, జమున,విజయ మూడు మండలాలకు చెందిన 51 మంది రైతులు, మహిళలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై బాధితులకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

సైదాపూర్ అక్టోబర్ 31(జనం సాక్షి)

సైదాపూర్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో శనివారం రోజున ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల విషయంలో తలెత్తిన సమస్యలపై బాధితులకు బీఆర్ఎస్ నాయకులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చల్మల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచులు ప్రకాశ్ రెడ్డి సుధీర్ , బొమ్మకల్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శ్రావణ్, రాకేష్, అంజి, రంజిత్ తదితరులు పాల్గొని బాధితులకు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇళ్ల కేటాయింపుల విషయంలో తలెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఒకవేళ అలా జరగని పక్షంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు చేస్తామని తెలిపారు.

శంకరపట్నంలో ఇందిరాగాంధీ వర్ధంతి

దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

శంకరపట్నం అక్టోబర్ 31 జనంసాక్షి

భారత తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో ఇందిరాగాంధీది ప్రత్యేకమైన స్థానమని, భారత తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణతో పాటు ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధికి ఆమె తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలు, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం వంటి చర్యలతో దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. మహిళలు రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇందిరాగాంధీ నాయకత్వం స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ పాలనలో తనదైన ముద్ర వేసిన ఆమె సేవలు, త్యాగాలు భారత ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆమెను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్లు సంపత్, మహేష్, బసవయ్య, సర్పంచులు కర్క చంద్రశేఖర్ రెడ్డి, కొంకటి రవి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గొట్టే మధు, కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ లో పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ

బోధన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) :

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు బోధన్ కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి పోలీసు అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, ఎస్ఐలు రాజశేఖర్, గంగాధర్, శ్రీనివాస్, వంశీ, రామ్, రాజు మరియు పోలీసు సిబ్బంది, విద్యా వికాస్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31 (జనంసాక్షి) :

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని ఇందిరా చౌక్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను, ఆమె అందించిన పాలనను, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న పటేల్ మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలో తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ విశేష గుర్తింపు పొందారని, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మహిళల సాధికారత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు ఎదగడానికి ఆమె నాయకత్వం ఒక చారిత్రాత్మక అధ్యాయంగా నిలిచిందన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 2006లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టి పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తిరిగి ప్రారంభించి అర్హులైన పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల ప్రయోజనం అందేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆకుల నరసన్న పటేల్ ఆకాంక్షించారు. ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను, వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మహిళా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రజిత రెడ్డి, కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిల్ప, 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పారపు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు - ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్

తంగళ్ళపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజన్న సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 31 (జనం సాక్షి);

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తమ పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని, కాబట్టి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మునిగల రాజు, నాయకులు జలగం ప్రవీణ్, తంగళ్ళపల్లి ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు సద్దరోజ, రెడ్డి కీర్తన, జిందం సంతోష్, గజబీంకర్ సంతోష్, నాయకులు పెద్దురి తిరుపతి, భారత్, బాలు ప్రశాంత్, పీఏసీఎస్ సీఈవో బాబు, సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.